మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 07.04.2026 | సంపుటి : 01 | సంచిక : 91 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 07.04.2026 | Volume : 01 | Issue : 91 | Pages : 12 | Cost : 2/- |



విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి మన ప్రజావాణి NEWS TV కు
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేయుటకు జిల్లాల వారీగా, మండలాల వారీగా విలేఖరులు కావలెను
( అనుభవం గల వారికి ప్రాధాన్యత )
ప్రజావాణి మన ప్రజావాణి NEWS TV
Ph: 9440032006,9550072051


# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా...

**తుమ్మిడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం**

**బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి**

**ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన**

**త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు**

**పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి**

**పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**



**ఆదిలాబాద్,ఏప్రిల్ 06 :** గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి మిగతా2లో...

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

**ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం**

**47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్**



**అమరావతి,ఏప్రిల్ 06 :** బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మిగతా2లో...



## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

**- అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం**
**- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 06 :** భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా

## హామీలను అమలు చేసిన ఘనత మాది

**- పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీలకు కార్యరూపం**
**- మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క**



**ఆదిలాబాద్,ఏప్రిల్ 06 :** అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు మిగతా2లో...

## భారతీయ యువత ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి : కేటీఆర్




**హైదరాబాద్,ఏప్రిల్ 06 :** భారతీయ యువత కేవలం ఉద్యోగాల కోసం వెతికేవారుగా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించేవారుగా ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారత్ ఆర్థిక గమనం, కృత్రిమ మేధ, వ్యవస్థాపకత, మారుతున్న ఉద్యోగ రంగాలపై తన లోతైన విశ్లేషణలను విద్యార్థులతో పంచుకున్నారు. న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ప్రత్యేక చర్చ గోష్టిలో కేటీఆర్ పాల్గొన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగాలు, భారతదేశ ప్రగతి, నిరుద్యోగం, యువత, గెలుపు ఓటముల వంటి అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. గడిచిన దశాబ్ద కాలంలో భారత్ భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు. 3జీ, 4జీ, 5జీ వంటి టెలికాం సాంకేతికతలను భారత్ ప్రపంచ దేశాల కంటే ముందుగానే అందిపుచ్చుకుందని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు భారత్ ఒక కీలక దశలో ఉందని, ఇతర దేశాల అభివృద్ధి నమూనాలను యథాతథంగా కాపీ కొట్టే పరిస్థితి లేదని అన్నారు. సొంతంగా, వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఏఐ ముప్పు పొంచి ఉంది..ఏఐ ముప్పు పొంచి ఉందని, అప్రమత్తత అవసరమని కేటీఆర్ సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెను మార్పులు తీసుకురాబోతోందని కేటీఆర్ హెచ్చరించారు. ఏఐ వల్ల రాబోయే రోజుల్లో మిలియన్ల కొద్దీ ఉద్యోగాలు ప్రభావితమవుతాయి. ఈ ముప్పు వాస్తవం. చాలా దగ్గరలో ఉంది. ఈ మార్పును తట్టుకోవ డానికి ప్రభుత్వాలు కానీ, సమాజం కానీ ఇంకా సిద్ధంగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విప్లవాన్ని తట్టుకోవాలంటే యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాలని సూచించారు. తాజాగా ఒరాకిల్ సంస్థ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించిన అంశాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. హైదరాబాద్ తరహా ఇన్నోవేషన్ హబ్‌లు కావాలి..స్టార్టప్ వ్యవస్థ గురించి మాట్లాడుతూ హైదరాబాద్‌ను ఒక ఉదాహరణగా కేటీఆర్ చూపారు. మిగతా2లో...

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఊరూవాడా జెండా ఎగరేసిన పార్టీ శ్రేణులు**

**రాష్ట్ర కార్యాలయ వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు పివిఎస్ మాధవ్**

**పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు**




# నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

**- పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ**



**హైదరాబాద్,ఏప్రిల్ 06:** ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేళాలో సోమవారం సాయంత్రం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి బల్కంపేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఈట్ రైట్ మేళాను నిర్వహించారు. ఈట్ రైట్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో పలువురు ఫుడ్ వెంటర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మి÷–లలెట్లతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలెట్స్‌తో తయారు చేసిన ఐస్ క్రీమ్, కాఫీ, తదితర పదార్థాలను మంత్రి రుచి చూసి, తయారీ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. పాలు, పండ్లు, కాయగూరలు, మసాల దినుసులు, చిరుధాన్యాలు, టీ పౌడర్ , పప్పు దినుసుల్లో కల్తీని ఎలా గుర్తించాలో మిగతా2లో...



## తమిళనాడులో తండ్రీ కొడుకుల లాకప్‌డెత్ కేసు

**- 9మంది పోలీసులకు మధురై కోర్టు ఉరిశిక్ష ఖరారు**

**చెన్నై,ఏప్రిల్ 06 :** లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధ్యులైన 9మంది పోలీసుకలు ఉరిశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చింది. తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన్‌కుళంకు చెందిన తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, మిగతా2లో...

## జాబిల్లి చెంతకు ఆర్టెమిస్2

**భూమి నుంచి రికార్డు దూరంలో**

**1970లో అపోలో 13 కంటే 2,500 కి.మీ అదనం**

**10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ అయ్యే అవకాశం : శాస్త్రవేత్తలు**




## తాత్కాలిక కాల్పుల విరమణకు 'నో'

**త్వరలో ముసాయిదాపై స్పందిస్తాం : ఇరాన్**

**హార్ముజ్‌పై గుత్తాధిపత్య శకం ముగిసిందని స్పష్టీకరణ**

**ఇరాన్ ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి**

**తాజా భీకర దాడుల్లో 34 మందికి పైగా మరణం**

**అల్టిమేటంలు, షరతులు, బెదిరింపులు ద్వారా చర్చలు జరపం : ఇరాన్**




## రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

**- పరిశీలన అనంతరం సంతకం చేసే అవకాశం**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 06 :** రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన మిగతా2లో...

# బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విజయవాడ,ఏప్రిల్ 06 :** ఏపీ వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ వేడుక ల్లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. పార్టీ పతాకాన్ని ఎగురవేసి ... నాయకులు, కార్యకర్తలకు స్వీట్‌లు తినిపించారు మాధవ్. నేటి నుంచి గ్రామపంచాయతీల్లో బీజేపీ ఆధ్వర్యంలో 'మన ఊరు.. మన జెండా' పేరుతో కార్యక్రమం ప్రారంభంకానుంది. దేశంలో విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం చేసిందని పీవీఎన్ మాధవ్ తెలిపారు. అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ అనేక రాష్టాల్లో( అధికారాన్ని చేపట్టిందన్నారు. పొత్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి నుంచి సంపూర్ణ మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు బీజేపీ బలపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనక డుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోం దన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసిందని సీఎం పోస్టు చేశారు. 'భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకుల కు, కార్యకర్తలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూ, సమగ్ర అభివృద్ధి, దేశ సేవ కోసం నిరంతరం కృషి చేస్తోంది. పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ తన నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేగంతో పనిచేస్తోన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్.. ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో.. దేశ సేవలో బీజేపీ మరిన్ని విజయాలు సాధించాలని, 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులు గా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ యువత ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఇంక్యుబేటర్లు, కో-వర్కింగ్ స్పేస్‌లు, మెంటార్ల ప్రోత్సాహం వల్లనే హైదరాబాద్ నుంచి అనేక 'యూనికార్న్' సంస్థలు పుట్టుకొచ్చాయని వివరించారు. దేశంలో వ్యవస్థాపకత పెరగాలంటే కేవలం పథకాలు ఉంటే సరిపోదని, ఒక పటిష్టమైన 'ఎకో సిస్టమ్' అవసరమని అభిప్రాయపడ్డారు.భారతదేశంలో ఉన్న యువ జనాభా ఒక శక్తి అని, అయితే అదే సమయంలో అది ఒక సవాలు అని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే కేవలం అవకాశాలు కల్పిస్తే సరిపోదని, సరైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాలు, క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని అన్నారు.

పెద్దగా కలలు కనండి, చిన్న విజయాలకు ఎప్పుడూ సంతృప్తి చెందకండని పిలుపు నిచ్చారు. జీవితంలో ఓటమికి భయపడవలసిన అవసరం లేదని, వైఫల్యం అనేది గెలుపు దిశగా సాగి ప్రయాణంలో ఒక భాగం మాత్రమే అని స్ఫూర్తిని నింపారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులు, మేధావులు, ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేటీఆర్

# నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీని ఎలా గుర్తించాలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సైంటిస్టులు మంత్రికి వివరించారు. ఆయా పద్ధతులను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్ప పువ్వుతో లడ్డులు, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసి.. సక్సెస్‌ఫుల్‌గా బిజినెస్ రన్ చేస్తున్న మహిళా సంఘం సభ్యురాలిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. స్టాళ్ల సందర్శన అనంతరం జరిగిన సభలో స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు మంత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న పలు హోటళ్లు, రెస్టారెంట్ల ప్రతినిధులకు హైజీన్ సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. ఫుడ్ సేఫ్టీ - న్యూట్రీషియస్ ఫుడ్ ట్రైనింగ్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏం తినాలో, ఎంత తినాలో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, మనం తింటున్న ఆహార నాణ్యత గురించి తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు. 'మంచి ఆహారపు అలవాట్ల గురించి, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల గురించి తెలుసుకోవడానికి ఈట్ రైట్ మేళా వంటి కార్యక్రమాలు ఇందుకు ఎంతో దోహదపడుతాయి. ఆరోగ్యం బాగున్నప్పుడే, జీవితం ఆనందంగా ఉంటుందన్న విషయాన్ని బిజీ లైఫ్‌లో పడి మనం మర్చిపోతున్నాం. డబ్బు, ఉద్యోగం, సౌకర్యాలు అన్నీ ఉన్నా? ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. ఇటీవలి కాలంలో మన ఆహారపు అలవాట్లు మారిపోయాయి. బయట ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం పెరిగింది. దీంతో పాటు, శారీరక శ్రమ, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోయింది. ఇది ఆందోళన కలిగించే విషయం. రోజూ కనీసం 30 నిమిషాలైనా వ్యాయామం చేయడం చాలా అవసరం. వాకింగ్, యోగా, గేమ్స్... ఏదైనా ఒకటి మన నిత్య జీవితంలో భాగం కావాలి. శరీరం కదిలితేనే ఆరోగ్యం బాగుంటుంది. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు.. మానసిక ప్రశాంతత కూడా అంతే ముఖ్యమైనది.ఈ పరిస్థితుల్లో, 'ఈట్ రైట్' అనే భావన చాలా కీలకం. మనము తినే ఆహారమే, మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది కాబట్టి, ఏం తినాలో, ఎక్కడ తినాలో ప్రజలు తెలుసుకోవాలి. వీలైనంత వరకూ ఇంట్లో వండిన ఆహార పదార్థాలనే తినడం మంచిది. ఆహారంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయాలి, మనసుకు ప్రశాంతత కలిగించే జీవనశైలిని అలవరచుకోవాలి. ఆహార కల్తీ జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే, వెంటనే పోలీసులకు లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేదా ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి. తక్షణమే కఠిన చర్యలు తీసుకునే బాధ్యత మాది.' అని మంత్రి ప్రజలకు సూచించారు.

# హామీలను అమలు చేసిన ఘనత మాది

(మొదటి పేజీ తరువాయి)



పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగు తున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప.. మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవని భట్టి విక్రమార్క అన్నారు.

# జాబిల్లి చెంతకు ఆర్టెమిస్2

**న్యూయార్క్ ,ఏప్రిల్ 06 :**అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్ర కీలక దశలోకి చేరింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి గురుత్వాకర్షణ పరిధిలోకి ప్రవేశించారు. వారిని తీసుకెళ్లిన ఒరాయన్ వ్యోమనౌక.. 4,06,773కి.మీ దూరం ప్రయాణించి అత్యంత సుదూర మానవ అంతరిక్ష యాత్రగా రికార్డు సృష్టించింది. 1970లో అపోలో 13 ప్రయాణించిన దూరం కంటే ఇది 2,500 కి.మీ అదనం కావడం గమనార్హం.ఈ క్రమంలోనే 'లూనార్ ఫ్లైబై' దశ చోటుచేసుకోనుంది. ఆ విన్యాసంతో ఒరాయన్.. చందమామను దాటి 6,400 కిలోమీటర్ల దూరం వెళుతుంది. ఈ క్రమంలో.. మనకు ఎప్పుడూ కనిపించని చంద్రుడి రెండో పార్శ్వాన్ని వ్యోమగాములు క్లిక్ మనిపిస్తారు. చంద్రుడి చుట్టూ ప్రయాణం పూర్తి చేశాక ఈ వ్యోమనౌక భూమి వైపు మళ్లుతుంది. ఈ నెల 10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ ఉండొచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.

# తాత్కాలిక కాల్పుల విరమణకు 'నో'

**టెహ్రాన్,ఏప్రిల్ 06 :**పశ్చిమాసియాలో దాదాపు నలభై రోజులుగా కొనసాగుతున్న యుద్ధాన్ని తాత్కాలికంగా విరమించేందుకు ఇరాన్ సుముఖంగా లేదని ఓ సీనియర్ ఇరాన్ అధికారి తెలిపారు. కాల్పుల విరమణకు సంబంధించిన ముసాయిదా ప్రణాళిక ఇరాన్‌కు అందిందని ఆయన సోమవారం వెల్లడించారు. తాత్కాలిక కాల్పుల విరమణకు ప్రతిగా హార్ముజ్‌ను తిరిగి తెరిచే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. శాశ్వతంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా సంసిద్ధంగా లేదని ఇరాన్ భావిస్తోందని అన్నారు. కాగా రెండంచెల ముసాయిదా ప్రణాళికను పాకిస్తాన్ గత రాత్రి ఇరుపక్షాలకు అందజేసింది. ముందుగా తక్షణమే కాల్పుల విరమణను ప్రకటించి, ఆ తర్వాత సమగ్ర ఒపందాన్ని కుదుర్చుకోవాలని ఆ ముసాయిదా పేర్కొంది. మధ్యవర్తుల ద్వారా ఇటీవల తమకు అందిన కాల్పుల విరమణ ప్రతిపాదనలపై ఇరాన్ తన వైఖరిని తెలియజేసిందని, అల్టిమేటంలు, షరతులు, బెదిరింపులు ద్వారా చర్చలు జరగవని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై స్పష్టం చేశారు. ఓ పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలు కొన్ని ఉన్నాయని, వాటిని ఇప్పటికే మధ్యవర్తుల ద్వారా తెలియజేశామని అన్నారు. అయితే ఇవి మితిమీరి ఉన్నాయంటూ అమెరికా పంపిన 15పాయింట్ల ప్రణాళికను ఇరాన్ ఇప్పటికే తిరస్కరించిందని తెలిపారు. చట్టబద్ధమైన తమ డిమాండ్లను స్పష్టంగా వివరించడంలో ఇరాన్ వెనుకాడబోదని అన్నారు. ఆ విధంగా చేయడాన్ని రాజీ సంకేతంగా భాష్యం చెప్పరాదని అన్నారు. దానికన్నా తమ వైఖరులను నిర్వచించడంలో తమ విశ్వాసాన్ని వ్యక్తీకరించడంగా చూడాలని తెలిపారు. త్వరలో మా స్పందనలు తెలియపరుస్తాం, వివరాలు వెల్లడిస్తామని ఆయన ప్రకటించారు. కాల్పుల విర మణ ప్రణాళికపై ఇరాన్ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పైవిధంగా చెప్పారు. కాగా అమెరికా నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు.పాకిస్తాన్‌విదేశాంగకార్యాలయ ప్రతినిధితాహిర్ అంద్రబి వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

# రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

చట్ట సవరణ బిల్లు-2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. లోక్ సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. సుమారు ఐదు గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. ఇవాళ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. రాజ్యగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేయనున్నారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్ధవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.

# తమిళనాడులో తండ్రీ కొడుకుల లాకప్‌డెత్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధి కారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. కొవిడ్ కారణంగా 2020లో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సేపు మొబైల్ షాప్ తెరిచి ఉంచినందుకు స్థానిక వ్యాపారి జయరాజ్, అతడి కుమారుడు బెనిక్స్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరినీ సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. ఆ తర్వాత జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. జూన్ 23న కొన్ని గంటల వ్యవధిలో ఇద్దరూ మరణించారు. పోలీసులు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టి హింసించడం వల్లే వారు చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీంతో ఆ సమయంలో డ్యూటీలో పోలీసులను సీబీఐ అధికారులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తండ్రీ కుమారులపై పోలీసులు మోపిన అభియోగాలు కూడా అబద్ధమని తేలింది. ఈ కేసులో ఒక మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని.. స్టేషన్‌లోని బల్లలు, లాఠీలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె వెల్లడించింది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు సీసీటీవీ రికార్డింగ్‌లు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా డిలీట్ అయ్యేలా పోలీసులు సెట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు పెట్టిన హింస వల్లే తండ్రీకుమారులు మరణించినట్లు ధ్రువీకరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర

- ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.



**మేడిపల్లి ఏప్రిల్ 06( మన ప్రజావాణి)**ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు.సోమవారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నదని,ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరైంది కాదని,ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని చెప్పడం అన్యాయమని, ప్రభుత్వం హామీ ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం సరైంది కాదని,అది పేద విద్యార్థుల చదువులకు గొడ్డలి పెట్టు లాంటిదని,తక్షణమే తీర్పును పున:సమీక్ష చేయాలని కోరారు .ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామనిఅంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకు న్నారన్నారని, అలాంటిది ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి మొట్టికాయలు వేయాలని,కానీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పిచ్చి విద్యార్థుల నుండి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని చెప్పడం దుర్మార్గమన్నారు.ే ఎద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులు ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్నారని, ప్రధానంగా ఫీజు రీయింబర్స్మెంట్పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 15 లక్షల పైచిలుకు మంది ఉన్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారన్నారు.పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే రేవంత్ సర్కార్ పని చేస్తుందన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయిబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలని ఉధృతం చేస్తామని పుట్ట లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు చిన్నబాబు, కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్,శ్రీహరి,భరత్, వంశీ, శ్రీశైలం,బద్రి,సాయి గోపినాథ్,వెంకట్,రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైలారం గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ



**ప్రజావాణి శాయంపేట:**మండలంలోని మైలారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పార్టీ స్థాపకుల త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నరహరిశెట్టి రామకృష్ణ, దేశాభివృద్ధి దిశగా బిజెపి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, ఉప్పు రాజు, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్ మండల కార్యదర్శి మేకల సుమన్, బూతు అధ్యక్షులు కన్నెబోయిన రమేష్, బాసాని నవీన్, నూనె వెంకటేష్ పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ అనుమతులు రద్దు చేయాలని గ్రామ ప్రజల నిరసన

**ప్రజావాణి శాయంపేట:**హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో గుట్టల విధ్వంసాన్ని నిరసిస్తూ ఇప్పటికే ఒక గుట్టను కనుమరుగు చేసిన శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్లను తక్షణమే మూసివేయాలని, కొత్తగా పెద్దగుట్టపై మరో క్రషర్ ఏర్పాటు చేసేందుకు కొందరు చేస్తున్న ఆలోచనను విరమించుకోవాలని పత్తిపాక అంగడి బజార్ సమీపంలో పత్తిపాక సెంటర్లో ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు ఆధ్వర్యంలో రైతులు నిరసనకు దిగారు పత్తిపాక గుట్టలను కాపాడుకుందాం' కరపత్రం ఆవిష్కరణకు కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆవిష్కరించి పార్టీలకు అతీతంగా మద్దతును ప్రకటించారు సందర్భంగా మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఘంట శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని సహజ వనరులను కాపాడుకోవడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు ఇదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని పిలుపునిస్తున్నాం. ఇప్పటికే రెవిన్యూ, కలెక్టర్ తో పాటు సంబంధితశాఖలకు వారు తమ ఆవేదనను స్టోన్ క్రషర్ వల్ల జరుగుతున్న ఇబ్బందులను వివరిస్తూ వినతిపత్రాలు అందించారు. పత్తిపాక గ్రామ సహజ వనరుల పరిరక్షణ కోసం పరితపిస్తున్న వారికి రాష్ట్రవ్యాప్త మద్దతు అవసరమని భావిస్తున్నాం ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ వేత్తలు



పత్తిపాక శివారులో జరుగుతున్న గుట్టల విధ్వంసాన్ని సందర్శించాల్సిన అవసరం ఉంది. పత్తిపాక శ్రీ వెంకటేశ్వర క్రషర్ వలన బోర్ బ్లాస్టింగ్ నిర్వహణ ఇదే తరహా స్టోన్ క్రషర్ల నిర్వాహణ, గుట్టల విధ్వంసం జరుగుతున్నది. గుట్టల విధ్వంసం వల్ల పంట పొలాలు దెబ్బతింటున్నాయని, భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికే ఒక గుట్ట కనుమరుగు కాగా, కొత్తగా మరోగుట్టకు స్టోన్ క్రషర్ ఏర్పాటు చేస్తే మరింత నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. గీత కార్మికుల జీవనోపాధి కూడా దెబ్బతింటోందని, క్రషర్ల నుండి వచ్చే ధూళి వల్ల తాటి చెట్లు పాడైపోతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సమీపంలోని కుంటలు దెబ్బతినడం వల్ల చేపల పెంపకంపై ఆధారపడిన ముదిరాజ్ లు తీవ్రంగా నష్టపోతారని, అక్రమ క్వారీయింగ్ వల్ల పెద్దగుట్ట ఉనికి కోల్పోతోందని, దీనివల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తూనారు.తమ జీవనాధారమైన భూములను ఇవ్వడానికి రైతులు సిద్ధంగా లేనప్పటికీ స్టోన్ క్రషర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేయడం సరైనది కాదు దీనిపై ఉన్నతాధికారులు సంబంధితశాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని. ప్రస్తుతం కొనసాగుతున్న స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్లను వెంటనే నిలిపివేయాలని, పెద్దగుట్టపై కొత్త క్రషర్ ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతులు పల్లెబోయిన రవి, సుధాకర్, భాస్కర్, అశోక్ , రవికుమార్, రఘుపతి, శ్రీనివాస్ , రాజయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బగ్గిరవి, కాంగ్రెస్ నాయకులు బగ్గిబిక్షపతి,అంకేశ్వరం కుమారస్వామి, చల్లా సమ్మిరెడ్డి, బండ నారాయణరెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, కొడిమాల సంతోష్, పెండల కిరణ్,ఎర్ర తిరుపతిరెడ్డి , లక్కం బిక్షపతి, పోతుగంటి సాంబరాజు, పోతుగంటి సుభాష్ యూత్ నాయకులు, రైతులు గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ



**బెజ్జంకి,ఏప్రిల్ 6(ప్రజావాణి):**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్, వార్డు సభ్యులు లింగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లం శ్రీధర్ మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని,వాటి వల్ల ఆరోగ్యానికి మంచి ఫలితాలు లభిస్తాయని తెలిపారు అలాగే చిన్నారుల బరువు, ఎత్తును నిరంతరం పరిశీలిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కనకలక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మార్కోడులో బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు



**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గం ఏప్రిల్ 6:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మార్కోడు గ్రామపంచాయతీలో సోమవారం భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస చారి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ సాధిస్తున్న విజయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో యాసారపు జనార్ధన్, ఏడుళ్ల సత్యనారాయణ, బొమ్మల నరేందర్, పార్టీకి చేరగా, నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. కొత్తగా చేరిన నాయకులు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు.

# నేలకొండపల్లిలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 6:**భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేలకొండపల్లి సెంటర్లో పార్టీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి జిల్లా నాయకులు నున్న రవికుమార్లు సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఇందిరమ్మ గృహాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిదులు ఖర్చు చేస్తున్నట్లు కానీ కాంగ్రెస్ పార్టీ గుర్తులు వేస్తే ఇందిరమ్మ బిల్లును చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని దేశ ప్రజలు మోడీ వెంట ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎస్.కె షరీఫుద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు జిల్లా నాయకులు మండల మన్నె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి మల్లె పోయిన గోవిందరావు మండల ప్రచార కార్యదర్శి సూర్య పల్లి జ్ఞానరత్నం మండల నాయకులు పుట్టా సత్యనారాయణ అల్లు కృష్ణ రావు మహిళా మోర్చా మండల





అధ్యక్షురాలు కందరబోయిన వెంక రమణ కొదమగుండ్ల స్వామి



దాసు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# మూగజీవులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి..

- ఎంపీడీవో బి. శ్రీనివాస్ మాట్లాడుతూ....




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 06:** రైతులందరూ మూగజీవులకు గాలి కుంటు వ్యాధి నిరోధిక తప్పనిసరి టీకాలు వేయించాలని ఎంపీడీవో బి శ్రీనివాస్ అన్నారు.. పశు వైద్య శాఖ అధికారులతో కలిసి పలు పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు వేశారు.. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ...... ప్రతి గ్రామ గ్రామానికి ఫోర్ వీలర్ వెహికల్ ను ఏర్పాటు చేసి సౌండ్ బాక్స్ పాటలు రూపంలో మూగజీవులను రక్షించుకుందాం అని రైతులందరికీ తెలియజేసే విధంగా ఈ వెహికల్ ని ఏర్పాటు చేశామని ఎంపీడీవో అన్నారు. రైతులందరూ అలాగే పశువుల కాపలదారులు ప్రతి ఒక్కరూ గాలి కుంటు నిరోధిక టీకలు వేయాలని అన్నారు.. ఆవులకు, దూడలకు, బర్రెలకు, గేదెలతోపాటు ఆయరకాల మూగజీవులకు గాలికుంటు వ్యాధి నుంచి రక్షించాల్సిన అవసరం మన అందరిపై ఉందని ఎంపీడీవో బి శ్రీనివాస్ అన్నారు.. ఆయనతోపాటు ఎంపీఓ రాము, పశు వైద్యశాఖాధికారి పండరినాథ్, కపిల్ పటేల్, అరుణ్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు...

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 35 , జిల్లా గ్రామీణ అభివృద్ధి 8 , ఉపాధి కల్పన 2 , మున్సిపాలిటీ 2 , పంచాయతీ 2 , విద్య , ఆర్ అండ్ బి , ఇరిగేషన్ , దేవాదాయ , ఆర్.టి.సి , చేనేత , నేషనల్ హైవే , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఏప్రిల్06:** పరిగి పట్టణ కేంద్రంలో ని మారుతి కిరణ్ బూనేటి వారి నివాసంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బిజెపి జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి,అనంతరం వారు మాట్లాడుతూ,చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక,సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి-సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా,దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి,నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణిలో ఎలాంటి ఫిర్యాదులు రాలేవు తహసిల్దార్ మారుతి..

- కొన్ని వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి గైరాజరయ్యారు. వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 06:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తహసిల్దార్ మారుతి అద్వర్యం లో నిర్వహించారు.. ప్రజావాణిలో డిప్యూటీ ఎమ్మార్వో హేమాలత, రామ్ పటేల్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రాము, ఐకెపి సిసి సంజు, పశు వైద్య శాఖ అధికారి పండరి నాథ్, మిషన్ భగీరథ ఏఈ తాజోద్దీన్, ప్రభుత్వ హాస్పిటల్ అధికారులు మాత్రమే హాజరయ్యారని మరికొన్ని శాఖల అధికారులు హాజరు కాలేరని తహసిల్దార్ మారుతి తెలిపారు.. ఎలాంటి ఫిర్యాదులు రాలేవని అన్నారు.. మిగతా హాజరుకాని శాఖల అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని జుక్కల్ మండల ప్రజలు కోరుతున్నారు..

# నస్రుల్లాబాద్ మండలంలో ఘనంగా బిజెపి 47వ ఆవిర్భవ దినోత్సవం..



**నస్రుల్లాబాద్ ఏప్రిల్5 ( ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలకేంద్రంలో సోమవారము భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు చందూరి హనుమన్లు ఆధ్వర్యంలో గద్దె వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని జెండాను ఆవిష్కరించి. పార్టీ సిద్ధాంతాలను. గుర్తు చేసుకున్నారు. దేశ అభివృద్ధిలో బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాత్రను నాయకులు కొనియాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే తెలిపారు, స్థానిక నాయకులు కార్యకర్తలు ఉత్సవంగా పాల్గొని. భారత్ మాతాకీ జై అనే నిదానలతో, భారతీయ జనతా పార్టీ జిందాబాద్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నిధానాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చందూరి హనుమాన్లు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నెమ్లి సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు, ఓబిసి జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్, మండల ఉపాధ్యక్షులు శేఖర్, ఆత్మార్ సాయిలు, బూత్ అధ్యక్షులు కంది మల్లేశం, లక్ష్మణ్, సుధాకర్, పవన్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నేతకు ఘనంగా నివాళి



**గరిదేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 6 :** ఈరోజు గరిదేపల్లి ఎమ్మెస్ భవన్ లో భారత దేశ మొట్టమొదటి కార్మిక ఉద్యమ నేత రణదీవే 32వ వర్ధంతి జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడు తూ 19 04 మహారాష్ట్రలోని బొంబాయి లో జన్మించిన రణదీవి గారు కార్మిక ఉద్యమాన్ని ప్రారంభించి బ్రిటిష్ వాళ్లకి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పోరాటం చేసి తనదైన శైలిలో కమ్యూనిస్టు పార్టీలో కీలక భూమిక పోషించి మొట్టమొదట అఖిలభారత ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసి 1975 యూనియన్ స్థాపించి తన సొంత ప్రయోజనాల కన్నా కార్మికుల శ్రేయస్సు కోరుకున్న గొప్ప వ్యక్తి రణదీవ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఉమా స్వర్ణ శైలజ ధనలక్ష్మి నాగమణి షంబయ్య ఆర్ వెంకన్న పోలేపల్లి భూగమ్మ భవాని జయమ్మ సుజాత లక్ష్మి వెంకటరమణ కొత్త తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం మల్లన్న దర్శించుకున్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం పుణ్యక్షేత్రంలో కొలువుదీరి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్ని మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేయగా , ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులతో , ఆయు రారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కురిసి సమృద్ధిగా పంటలు పండి రైతుల కళ్ళల్లో ఆనందాలు నిండాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతి , అభివృద్ధి మరింత వృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

# తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది... ,



**మధిర మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 6** 108 సిబ్బంది సమయస్ఫూర్తి – గృహంలోనే గర్భిణికి సురక్షిత ప్రసవం మధిర, ఏప్రిల్ 6: 108 అత్యవసర సేవల సిబ్బంది మరోసారి తమ మానవత్వాన్ని, సమయస్ఫూర్తిని చాటుకున్నారు. ఆసుపత్రికి తరలించే లోపే పురిటి నొప్పులు తీవ్రమవ్వడంతో గర్భిణికి ఆమె గృహంలోనే సురక్షితంగా ప్రసవం చేశారు. సంఘటన వివరాలు:మధిర లడఖ్ బజార్‌కు చెందిన అల్లాడి రమ్య (22) అనే మహిళకు ఇది రెండవ ప్రెగ్నెన్సీ. సోమవారం తెల్లవారుజామున ఆమెకు ఒక్కసారిగా పురిటి నొప్పులు తీవ్రమవ్వడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108కి సమాచారం అందించారు. కాల్ అందిన వెంటనే బోనకల్ 108 సిబ్బంది ఈఎంటీ (EMT) కోట భానుసహాన్, పైలెట్ చక్రవర్తి హుటాహుటిన రమ్య నివాసానికి చేరుకున్నారు. అయితే రమ్య అప్పటికే ప్రసవానికి సిద్ధంగా ఉండటంతో, పరిస్థితిని గమనించిన ఈఎంటీ భానుసహాన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆమె గృహంలోనే ప్రసవానికి ఏర్పాట్లు చేశారు. సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ప్రసవం చేయడంతో రమ్య ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం తల్లికి, శిశువుకు అవసరమైన ప్రాథమిక చికిత్సను అందించి, తదుపరి మెరుగైన వైద్యం కోసం వారిని మధిర ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ క్లిష్ట సమయంలో అండగా నిలిచిన రోజా హెచ్ న్ మరియు ఆశా కార్యకర్త షేక్ అజీజున్నిషా తదితరులు సిబ్బందికి సహకరించారు. సకాలంలో స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందిని స్థానికులు మరియు ఆసుపత్రి వర్గాలు అభినందించాయి. ప్రస్తుతం తల్లీబిడ్డలిద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# పాలన ద్వారా ప్రజలకు పారదర్శకంగా లబ్ధి జరిగేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** పాలన ద్వారా ప్రజలకు పారదర్శకంగా లబ్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిపాలన అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివిధ ప్రభుత్వ శాఖల్లో నమోదు అవుతున్న సిబ్బంది హాజరును పరిశీలించి, తక్కువ సిబ్బంది హాజరు నమోదు ఉన్న ప్రభుత్వ శాఖల అధికారులు కారణాలతో కూడిన వివరణ సమర్పించా లని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ భూ భారతి దరఖాస్తులు, భూ సేకరణ, అటవీ, రెవెన్యూ శాఖ భూ వివాదాల పరిష్కారం వంటి పలు అంశాలపై గురువారం రెవెన్యూ శాఖ, ఇతర సంబంధిత అధికారులతో రివ్యూ ఉంటుందని, అధికారులు సంపూర్ణ సమాచారంతో సమావేశానికి హాజరవ్వాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎర్రుపాలెం మండలం రాజులపాలెంలో మహిళా సంఘాల ద్వారా చేపట్టిన సౌర విద్యుత్ ప్లాంట్ చివరి దశకు చేరుకుందని, చిన్న కోరుకోండిలో పనులు ఆలస్యం అవుతున్నాయని, ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల పట్ల ప్రతి శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్త్ వీక్ సంబంధించి నిర్దేశించిన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని పంచాయతీ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో మాతృ, శిశు మరణాలు సున్నాకు తగ్గించడమే లక్ష్యంగా మిషన్ జీరో పేరుతో కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీగా హై రిస్క్ గర్భిణీ కేసులు గుర్తించి అవసరమైన వైద్య చికిత్స ముందు నుంచే అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన కే. నరేందర్ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58 ప్రకారం ఎస్సీ కాలనీ లో ఇండ్ల స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నానని, స్థలం పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. దేవిశ్రీ, సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 548 లో తమ అత్తమామకు భూమి ఉందని, అత్తమామల మరణాంతరం తన భర్త కూడా మరణించారని, ఆ భూమి జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, తమ భర్తకు రావలసిన నష్టపరిహారం తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ జి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం బద్రుతండ, ఒంటి గుడిసె గ్రామ ప్రజలు గ్రామ పరిధిలో గుట్టల నుండి అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూగర్భ శాఖ సహాయ సంచాలకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో జరిగే అంబేద్కర్ 135వ జయంతి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

- అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్లు విడుదల
- హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు
- జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ గౌడ్.





**జమ్మికుంట ఏప్రిల్ 6 ప్రజావాణి:** బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించిందిఅందులో భాగంగా అదిలాబాద్ జోన్ (వన్) పరిధిలో అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ జహీరాబాద్ పార్లమెంటరీ స్థాయిలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని కరీంనగర్లోని మహాత్మ జ్యోతి రావు పూలే (సర్కస్ గ్రౌండ్) మైదానంలో ఈనెల 14న బి.ఎస్.పి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ గౌడ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్ను విడుదల చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణ పేదలందరూ బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ సంఘ నాయకులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్ బీఎస్పీ ఎమ్మెల్యే ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య హైదరాబాద్ మండల ఇన్చార్జ్ రామ్ శ్రీనివాస్ మండల అధ్యక్షులు కండే తిరుపతి పట్టణ అధ్యక్షులు గరవేణ శ్రీకాంత్ మామిండ్ల మల్లయ్య, మీడియా సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ మంద జగన్ బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్ అంబేద్కర్ సంఘం నాయకులు మాదుగుల ఓదెలు తునికి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - భీమ్ భరత్ గారు

- ఇందిరమ్మ ఇంల్లు ను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు





**షాబాద్//ఏప్రిల్ 06(ప్రజావాణి).:** షాబాద్ మండల పరిధిలో మాచాన్ పల్లి గ్రామ పంచాయతీ లోని అంతిరెడ్డి గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ పెంట రెడ్డి ..అంబేత్కర్ అవార్డు గ్రహీత .కోళ్ళ యదయ్య భాస్కర్ పోతుగాల్ సర్పంచ్ నర్సింలు మన్మరి సత్యం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య మాజీ సర్పంచ్ బుచ్చన్న మాజీ సర్పంచ్ బార్ల యదయ్య దేవాదాయ చైర్మన్ వెంకటయ్య కొమరబాండ సుభష్ ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ సీనియర్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, యాదయ్య ఆంజనేయులు బాలరాజు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ప్రవీణ్ గౌడ్ మిరియాల రమేష్ మహేందర్ రెడ్డి రమేష్ శివ శ్రీనివాస్ సత్తయ్య పాండు జీలకరి కృష్ణ క్రాంతి కుమార్ నవీన్ చెన్నయ్య శ్రీనివాస్ గౌడ్ మహేందర్ శివకుమార్ యదయ్య సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యంకి చిత్తవుతున్న కుటుంబాలలో వెలుగులు "నింపుతున్న జి ఎస్ హోమియో ఫార్మసీ

- ఉమ్మడి రాష్ట్రంలో విముక్తి పొందిన వేలాదిమంది బాధితులు
- వారం రోజుల్లో ఫలితాలు జిఎస్ ఫార్మసీ నిర్వాహకులు మర్రిపల్లి యాదగిరి






GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF AYUSH

FORM 26C-1
(See rule 85E)

CERTIFICATE OF GOOD MANUFACTURING PRACTICES

Certified that manufacturing unit, namely M/s. G. S. HOMOEO PHARMACY situated at H. NO. 2-3-338, ROAD NO. 6, SRI SAI NAGAR COLONY, NAGOLE (V), UPPAL (M), MEDCHAL-MALKAJGIRI (D), 500068, License No.13/DH/18 comply with the requirements of Good Manufacturing Practices (GMP) of Homoeopathy Drugs as laid down in Schedule – M1 of the Drugs & Cosmetics Act, 1940 & Drug Rules 1945.

This certificate is valid from 11/02/2026 to 10/02/2031.

Place: Secunderabad

Date :11/02/2026

Additional Director & Licensing Authority (Homoeo) Department of AYUSH T.G., Secunderabad.




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రధానంగా మద్యం కు అలవాటు అయిన నిరుపేదలు మధ్యతరగతి కుటుంబాలు చిన్నాభిన్నమవుతూ ఆర్థికంగా సామాజికంగా వెనుక పడుతూ ఉన్న నేపథ్యంలో మద్యం సేవించే వారికి కారు చౌకగా హోమియో ఫార్మసీ మందులు బహిరంగ మార్కెట్లో ఉన్నప్పటికీ జిఎస్ హోమియో ఫార్మసీ మందులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ప్రభావంతంగా పనిచేస్తున్నట్లు కొందరు మద్యానికి దూరంగా మారిన కుటుంబాల సభ్యులు బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కేవలం మూడు నెలల కోర్సులో భాగంగా జిఎస్ హోమియో నిర్వాహకులు అందించే మందులతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా ప్రభావంతంగా పనిచేసే మద్యానికి దూరంగా చేస్తున్నట్లు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. కేవలం వారం రోజుల్లో జిఎస్ హోమియో మందులు తీసుకున్న నేపథ్యంలో ప్రభావవంతంగా పనిచేస్తుందని జిఎస్ హోమియో నిర్వాహకులు మర్రి పల్లి యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎస్ హోమియో ఫార్మసీ మద్యం ప్రియులను మద్యానికి దూరంగా చేసే విధంగా డిజైన్ చేసి కారు చౌకగా మార్కెట్లో అందిస్తున్నామని 8 సంవత్సరాల క్రితం ప్రారంభించి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని పొరుగు రాష్ట్రాలలో సేవలు అందిస్తున్నట్లు దీని ద్వారా అనేక వేలాది కుటుంబాలు సాంత్వన భరోసా కలిగి సామాజికంగా ఆర్థికంగా మెరుగుపడుతున్నట్లు తెలిపారు. ఫార్మసీ నిర్వహణకు కేంద్ర రాష్ట్రాలకు గుర్తింపులు పొంది మద్యానికి దూరంగా వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. మద్యం వ్యసనంతో బానిసలుగా మారి ఆర్థికంగా సామాజికంగా వెనుక పడుతున్నట్లు మద్యం మహమ్మారి కి దూరంగా సేవలు మరింత విస్తృతం చేస్తున్నట్లు భవిష్యత్తులో కూడా వేలాది కుటుంబాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు.

# నేడే రేకొండలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

- జూనియర్ వెటర్నరీ అధికారి జేరిపోతుల శ్రీనివాస్



**మన ప్రజావాణి ప్రతినిధి, చిగురుమామిడి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని పాడి రైతుల పశువులను గాలికుంటు వ్యాధి నుండి రక్షించేందుకు పశు వైద్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు నేడు రేకొండ గ్రామంలో ఉన్న అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు జూనియర్ వెటర్నరీ అధికారి జేరిపోతుల శ్రీనివాస్ తెలిపారు.వారు మాట్లాడు తూ రైతులు తమ పశువులను తప్పనిసరిగా తీసుకువచ్చి టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు మరియు పశువుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నందున, రైతులు తమ ఆధార్ కార్డు మరియు మొబైల్ ఫోన్ వెంట తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకుని పశువులను వ్యాధుల నుండి రక్షించుకోవాలని జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ శ్రీనివాస్ కోరారు.

# ఎమ్మెల్యే జైవీర్ కు కృతజ్ఞతలు తెలిపిన మలిదశ తెలంగాణ ఉద్యమకారులు..

- రౌడీషీట్ తొలగింపుపై హర్షం...
- ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతి...



**ప్రజావాణి //నాగార్జున సాగర్ //ఏప్రిల్ 06:**ఉద్యమకాలంలో తమపై నమోదు చేసిన కేసులను, రౌడీషీట్లను తొలగించినందుకు గాను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిని మలిదశ ఉద్యమకారులు సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమపై ఉన్న రౌడీషీట్లను తొలగించడం సంతోషించ దగ్గ విషయమని,ఉద్యమ సమయంలో ఎదురైన కేసులు,ఇబ్బందులు ఇప్పటికీ తమ జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విదంగా, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విదంగా చూడాలని ఎమ్మెల్యేని కోరామని,అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారాని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకటరెడ్డి, గోపిశెట్టి నరసింహ, కమతం జగదీశ్వర్ రెడ్డి, వశికర్ల వినయ్ రెడ్డి, ఎడారి రాము, వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుంటుక మధుసూదన్ రెడ్డి, రావులపాటి ఎల్లయ్య, కోనేటి శ్రీనివాస్, వర్ర రామకృష్ణారెడ్డి, ఎస్డి జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్, అంబేద్కర్ విగ్రహాలకు అనుమతి కోరుతూ వినతి



**మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 7:**ఆళ్లపల్లి మండల కేంద్రంలో సర్వే నంబర్ 484లో గల కొమరం భీమ్ కమ్యూనిటీ హాల్ స్థలంలో ఆదివాసుల ఆశాజ్యోతి కొమరం భీమ్ మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమితి ఆళ్లపల్లి మండల శాఖ జిల్లా కలెక్టర్‌కు ప్రాతినిధ్య లేఖను సమర్పించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు మండల అధ్యక్షుడు పాయం రమేష్ పత్రికలకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, 2015 సంవత్సరం నుండి అదే స్థలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం, కొమరం భీమ్ వర్ధంతి, బీర్సా ముండా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఆదివాసుల హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు కొమరం భీమ్, భారత రాజ్యాంగం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం స్థాపించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల నిర్మాణం ద్వారా యువతలో చైతన్యం పెంపొందడంతో పాటు సమాజంలో ఐక్యత బలోపేతం అవుతుం దని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను ప్రజల్లో వ్యాప్తి చేయడం లో ఇది కీలకమని తెలిపారు.అదేవిధంగా ఆదివాసుల సంస్కృతి, సామాజిక హక్కుల పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడు తుందని పేర్కొంటూ, ఎటువంటి ఆలస్యం లేకుండా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొమరం వెంకట కృష్ణంరాజు, గొగ్గల గాదెరాజు, ఏడూళ్ల రమేష్, కొమరం సతీష్, కొమరం బన్ని తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 25 వేల విరాళం...

- అందజేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ కంఠ మహేశ్వర స్వామి-సరంబ దేవి కళ్యాణ మహోత్సవం సందర్భంగా బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయ అభివృద్ధి కోసం రూ. 25 వేల రూపాయలను విరాళంగా అందజేయడం జరిగింది. ఈ విరళం బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత అయిలయ్య ఆలయ నిర్వహకులకు సోమవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించడం సమాజానికి మేలు చేస్తుందని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని , ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి



**జమ్మికుంట ఏప్రిల్ 6 (ప్రజావాణి):**కేంద్రరాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు హుజురాబాద్.నియోజకవర్గంఇల్లందకుంట మండలం కేంద్రంలో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించుకోవడం జరిగింది.బిజెపి జెండా ఆవిష్కరణ అనంతరం సాధారణ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేస్తూ గవర్నమెంట్ హాస్పటల్లోని రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదం నేషనల్ ఫస్ట్ జాతి సమైక్యత విలువలతో కూడిన రాజకీయం అంత్యోదయ పథకం వంటి సిద్ధాంతాలతో 1980 ఏప్రిల్ 6వ తేదీన దేశసేవకై పురుడు పోసుకున్న భారతీయ జనతా పార్టీ నేటికీ46 వసంతాలు పూర్తి చేసుకుని 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలకు ఇల్లందకుంట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పుల రమేష్ కంకణాల రవీందర్ రెడ్డి గుత్తికొండ రాంబాబు ప్రభాకర్ అబ్బిడి తిరుపతి రెడ్డి తాళ్ల పాపిరెడ్డి రేణుకుంట్ల కుమార్ రామంచ సంపత్ఉప్పు దుర్గయ్య గురుకుంట్ల సంజీవ్.సోమిడి సురేందర్ చీపతి శ్రీకాంత్ కోడం భరత్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ముదిగొండ తహశీల్దార్‌ను కలిసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు



**ముదిగొండ ఏప్రిల్ 6 ప్రజావాణి** ముదిగొండ మండల నూతన తహశీల్దార్గా బాధ్యతలు చేపట్టిన రవిని సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (ఎన్పీఆర్‌డి) మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు పూల మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ భేటీలో వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వికలాంగులకు అందాల్సిన 35 కేజీల రేషన్ బియ్యం మరియు దానికి సంబంధించిన రేషన్ కార్డుల వివరాలను వికలాంగుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్ సుదీర్ఘంగా వివరించారు.

ఎమ్మార్వో సానుకూల స్పందన:

వికలాంగులతో కాసేపు ముచ్చటించిన తహశీల్దార్ రవి.. మండలంలోని వికలాంగులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనకు వికలాంగులు తీసుకువచ్చిన శాలువాతో తిరిగి వారినే శాలువాతో సత్కరించారు అనంతరం 35 కేజీల బియ్యం కార్డుల విషయంలో నిబంధనల మేరకు వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుంజులూరి రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్,మండల ఉపాధ్యక్షులు షేక్ సైదా పాషా,గౌరవ సలహాదారు వేర్పుల వెంకయ్య,ప్రధాన కార్యదర్శి సురుగు నరసింహారావు,మహిళా మండల అధ్యక్షురాలు తుడుం రమాదేవి , ఉపాధ్యక్షురాలు షేక్ జరీనా,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఇంచార్జ్ ఎల్. భద్రం, సభ్యులు గుర్రం రాము, ఉసికల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి హెల్త్ కార్డు రూపొందించే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం ఖమ్మం రూరల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలలో తిరుగుతూ మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్లను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం సోమవారం విద్యార్థు లకు అందించడానికి సిద్ధం చేస్తున్న అన్నం, కూరలను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, కావాలసిన ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం తమ పరిధిలో ఉన్న కేజీబీవీ, గురుకులం, ప్రభుత్వ విద్యా సంస్థలను తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులు, భోజన నాణ్యత పర్యవేక్షించాలని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలను ఆర్.బి.ఎస్.కే. ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి డిజిటల్ హెల్త్ కార్డు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.గురుకులంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని వివరించారు.వంట సిబ్బంది శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వం అమలు చేసే మెనూ ప్రణాళిక పద్దతులు ద్వారా భోజన నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు.విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ పదవతరగతి పరీక్షలలో వందశాతం ఫలితాలు వచ్చే విధంగా చొరవ చూపాలని, ప్రత్యేక విద్యా క్లాసుల ద్వారా శిక్షణ ఇస్తూ పోటీ ప్రవేశ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేసి వాటిలో మంచి ర్యాంకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన వసతు లు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధులతో కేటాయించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ,ఖమ్మం రూరల్ కెజిబివి స్పెషలాఫీసర్ ఆసియా బేగం, విద్యాశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ బాధతో యువకుడి విషాదాంతం

● బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య




**బెజ్జంకి,ఏప్రిల్ 6(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరాపూర్ గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మారూ సుధాకర్ రెడ్డి కుమారుడు మారూ భాగ్యరెడ్డి (34) ఆత్మహత్య చేసుకున్నాడు. భాగ్యరెడ్డి గతంలో లండన్‌లో ఉద్యోగం నిర్వహించి, కరోనా తర్వాత భారత్‌కు తిరిగి వచ్చాడు. అనంతరం బెంగళూరు, పూణే నగరాల్లో కొంతకాలం పనిచేసినా, గత రెండు నెలలుగా నిరుద్యోగంతో ఇంటి వద్దనే ఉండేవాడు. ఈ పరిస్థితి కారణంగా మానసికంగా తీవ్రంగా బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఏప్రిల్ 5 సాయంత్రం తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లిన అతను, అనంతరం ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించిన తరువాత, ఏప్రిల్ 6 ఉదయం పొలం సమీపంలోని బావిలో అతని మృతదేహం కనిపించింది.సమాచారం అందుకున్న బెజ్జంకి ఎస్సై సౌజన్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిరుద్యోగం వల్ల కలిగిన మానసిక ఆందోళన కారణంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా తెలిసిందని పోలీసులు తెలిపారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఎన్నిక!



**ప్రజావాణి శాయంపేట:**మండలంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షులుగా మారపెళ్ళి క్రాంతి కుమారు కార్యదర్శి గా మొగ్గం సుమన్ ఉపాధ్యక్షులుగా మారపల్లి సుధాకర్,ట్రెజరర్ గా మారపల్లి విజయ్,సహాయ కార్యదర్శిగా పెంబర్తి భరత్ చంద్ర,గౌరవ సభ్యులుగా అంకేశ్వరపు ఐలయ్య, రేణుకుంట్ల సదయ్య, అరికిల్ల దేవయ్య, మారపల్లి మోహన్, కొమ్ముల సతీష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ ఉత్సవ కమిటీ యొక్క ఉద్దేశం శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణ ఏర్పాటు, మరియు అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా గ్రామాల్లోకి తీసుకువెళ్లడం, మరియు అంబేద్కర్ విగ్రహాలని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం ఆయన యొక్క ఆశయాలను ప్రజలకు వివరించడం మరియు దళిత బహుజన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఆ సమస్య పైన పోరాటం చేసి న్యాయం జరిగేలా చూడటం, ఏప్రిల్ 14వ తేదీ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని ఘనంగా నిర్వహించడం, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టే దిశగా మన హక్కులను గుర్తు చేస్తూ చట్టాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది.

# సీనియర్ జర్నలిస్ట్ రఘునాథ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత జేఎస్ఆర్




**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):**ఇందుర్తి పాల సంఘం ప్రప్రథమ ఛైర్మన్ మరియు మాజీ విఆర్ఓ స్వర్గీయ గాదె బాల్ రెడ్డి గారి మృతి పట్ల బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేఎస్ఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం చిగురుమామిడి మండలం అరకాలపల్లి గ్రామంలోని బాల్ రెడ్డి గారి నివాసానికి చేరుకున్న జేఎస్ఆర్, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బాల్ రెడ్డి గారి కుమారుడు, సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా జేఎస్ఆర్ మాట్లాడుతూ, "బాల్ రెడ్డి గారు విఆర్ఓగా, పాల సంఘం ఛైర్మన్‌గా ఈ ప్రాంత అభివృద్ధికి విశేష సేవలు అందించారు. వారి మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు. నిరంతరం ప్రజా సేవలో గడిపిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. రఘునాథ రెడ్డి గారి కుటుంబానికి అండగా ఉంటాం" అని తెలిపారు.అనంతరం బాల్ రెడ్డి గారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న జేఎస్ఆర్, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరారు.

# ఎన్యుమరేటర్లకు బదులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలను సూపర్‌వైజర్లుగా నియమించాలి

● తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన పత్తి నర్సింహారెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ 06 (ప్రజావాణి)**రానున్న జనగణన-2027 ప్రక్రియలో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లను ఎన్యుమరేటర్లకు బదులుగా సూపర్‌వైజర్లుగా నియమించాలని పాపయ్యపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి నర్సింహారెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన చెన్నారావుపేట తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనాభా సేకరణలో భాగంగా క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు ప్రతి 800 మంది జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను, ప్రతి ఆరుగురు ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను ప్రభుత్వం నియమిస్తోందని తెలిపారు. ఈ ప్రక్రియలో అనుభవజ్ఞులైన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల సేవలను సూపర్‌వైజర్లుగా వినియోగించుకోవడం వల్ల సర్వే పారదర్శకంగా వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు.మే 11 నుంచి తొలి దశ జనగణన జనగణన ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ మూడవ వారంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు మండలాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 11 నుంచి జూన్ 9 వరకు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పట్టణాల్లో తొలి దశ గృహ గణన సర్వే జరగనుంది. ఈ కీలక బాధ్యతల్లో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలకు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# భరోసా సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర డి.జి.పి శివధర్ రెడ్డి....

● హజరైన అడిషనల్ డిజిపి లా ఴ ఆర్డర్ ఎం. మహేష్ భగవత్.
● డిజిపికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06**సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ లతో కలిసి రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి , అడిషనల్ డీజీపీ (లా ఴ ఆర్డర్) మహేష్ ఎం. భగవత్ భరోసా సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం డి.జి.పి జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పోలీస్ శాఖకు ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ , డ్రగ్స్ వంటి సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో పోలీస్ అధికారులు ముందుండాలని సూచించారు. ప్రజల భద్రత , శాంతి భద్రతల పరిరక్షణలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

■ జూలూరుపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై గరంగరం
■ ఆరోగ్య కేంద్రంలో రోగుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరిక
■ విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పదు జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 06):** సోమవారం రోజు జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మొదటగా ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఔట్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక వృద్ధుడు తనకు ఎవరూ లేరని, ప్రమాదంలో కాలు కోల్పోయినట్లు తెలియజేస్తూ సహాయం కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ వృద్ధుడి పూర్తి వివరాలు సేకరించి, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఇన్‌పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఇప్పటికే ఆలస్యమైనందుకు కారణాలు అడిగి తెలుసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి లో ఔషధ నిల్వ గదిని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన ఔషధాల వివరాలు, వాస్తవ నిల్వలను సరిపోల్చి పరిశీలించారు. ఔషధాల నిల్వలు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న మందులు ఎంతో విలువైనవి అని, వాటిని పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని,బహిరంగ మార్కెట్లో విక్రయాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు, వారి బాధ్యతలు, సేవల సమయపాలనపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే ముఖ్య కేంద్రాలని, ఇక్కడ అందించే సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు సమయానుకూలంగా సేవలు అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బలు, నీరసం వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు తగిన జాగ్రత్తలు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

● భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 06):** సోమవారం రోజు ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను జిల్లాలో అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైభాగంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని, స్వయం విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు.సోలార్ విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదపడటంతో పాటు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు . అదనంగా, వినియోగించని విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి తిరిగి ఆదాయం పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒక కోటి కుటుంబాలకు ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు. సబ్సిడీ వివరాలను తెలియజేస్తూ, 2 కిలోవాట్ వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.30,000, 3 కిలోవాట్ మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యంపై అదనంగా రూ.18,000 సబ్సిడీ అందించబడు తుందని తెలిపారు.పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో అవసరమని తెలిపారు. అర్హులైన వినియోగదారులు అధికారిక వెబ్‌సైట్ జూఎంబతీఋస్త్రఘ్రుతీ.స్త్రశీజ.ఱఅ లో నమోదు చేసుకుని రాష్ట్రం, విద్యుత్ పంపిణీ సంస్థ, కస్టమర్ నంబర్ తదితర వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, టీజీ ఎన్‌పిడీసీఎల్ ఎస్సీ జి.మహేందర్, టీజీఆర్ఈడీసీఓ జిల్లా మేనేజర్ పి.అజయ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా కామీశెట్టి రమేష్ నియామకం



**జమ్మికుంట ఏప్రిల్ 6 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలోని మోతుకులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కామీశెట్టి రమేష్ ని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ నియామకాన్ని సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా చేపట్టారుఈ సందర్భంగా స్థానికంగా కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రమేష్ కి అభినందనలు తెలిపారుగ్రామ స్థాయి నుండి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, సామాజిక సేవలో ముందుండే నాయకుడిగా గుర్తింపు పొందిన రమేష్ కి ఈ పదవి రావడం పట్ల పలువురు ప్రశంసలు కురిపించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చూపిన నిబద్ధతపారదర్శకత పట్ల ఉన్న కట్టుబాటు కారణంగానే ఈ బాధ్యతలు అప్పగించినట్లు నేతలు పేర్కొన్నారు కామీశెట్టి రమేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ కి రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని గౌరవంగా స్వీకరించి సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు న్యాయం చేయడం అవినీతిని వెలికితీయడం ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ప్రజలకు సమాచార హక్కు చట్టంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల వారు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారందరికీ ఈ చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ప్రతి మండలంప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని వెల్లడించారు ప్రజలకు సంబంధించిన పథకాలు నిధుల వినియోగం, అభివృద్ధి పనుల వివరాలు పారదర్శకంగా అందుబాటులో ఉండేలా సమాచార హక్కు చట్టాన్ని సమర్థంగా వినియోగించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ప్రభుత్వ శాఖలు ప్రజలకు సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయని, ఈ చట్టం ద్వారా ప్రజలు తమ హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు ఇకపై జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీని మరింత బలోపేతం చేస్తూ ప్రతి స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి యువతను కూడా ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తానని రమేష్ స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, పారదర్శక పాలన కోసం తన శక్తి వంతంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు పాల్గొని రమేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో కమిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఇల్లందకుంట బీజేపీ మాజీ మండల అధ్యక్షులు
- గ్రామ బూత్ అధ్యక్షులు చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది

**జమ్మికుంట ఏప్రిల్ 6( ప్రజావాణి):**భారతీయ జనతా పార్టీ 48వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయిఈ కార్యక్రమానికి బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా గ్రామ బూత్ అధ్యక్షులు చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ దేశంలో అత్యంత ప్రముఖ రాజకీయ పార్టీగా నిలిచి దేశ అభివృద్ధి జాతీయ సమగ్రత సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నదిసబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్అనే





నినాదంతో సమాన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోంది పేదల సంక్షేమం రైతుల అభ్యున్నతి యువతకు ఉపాధి అవకాశాలు మహిళా సాధికారత వంటి అంశాలలో అనేక పథకాలను అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందింది.అలాగే దేశ భద్రత ఆర్థికాభివృద్ధి, డిజిటల్ ఇండియా స్వచ్ఛ భారత్ ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోంది. పార్టీ సిద్ధాంతాలు విలువలు గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని పార్టీ స్థాపకుల సేవలను స్మరించుకున్నారు భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజలకు మరింత సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,బండి సాంబరాజువట్టపెల్లి శరత్ చంద్ర,మట్ట బాల్ రెడ్డిసుధాకర్ రెడ్డి,దురిశెట్టి ఓంకార్,కలకోట సమ్మయ్య,దేవునూరి కిరణ్,బుర్ర మల్లయ్య,వంగ లింగారెడ్డి, ఉయ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# గుండారం గ్రామంలో ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బెజ్జంకి, ఏప్రిల్ 6(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ బూత్ అధ్యక్షులు(తెలంగాణ వార్డు సభ్యుల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు)గుండారం గ్రామ 7వ వార్డు సభ్యులు ఎలుక శ్రీశైలం బిజెపి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదగడం గర్వకారణమని అన్నారు. పార్టీ బలోపేతానికి సాధారణ కార్యకర్తలే ప్రధాన శక్తి అని, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి ఉపాధ్యక్షులు కందిరాజు కోరుకోప్పుల యాదయ్య, నాయకులు ఎలుక రాజు, గొడ్డాటి శ్రీను, కోనేటి శ్రీకాంత్, బొప్పన కుంటయ్య, కంది రమేష్, ఉత్కం రాములు తదితరులు పాల్గొన్నారు.

# బాలలందరినీ బడిలో చేర్పించాలి ప్రధానోపాధ్యాయులు గురవయ్య

- బేతవోలు,కోండాపురం గ్రామాల్లో ర్యాలీ

**చిలుకూరు ఏప్రిల్06(ప్రజావాణి )::** ప్రభుత్వం ఆదేశం మేరకు ఆరేళ్ల నుంచి 14 ఏళ్లలోపు బాలలందరినీ పాఠశాలల్లో చేర్పించాలని మాబడి చదువుల గుడి, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ బడిని కాపాడుకుందాం - పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం అనే నినాదాలతో ఈరోజు బేతవోలు గ్రామములో బడిబాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురవయ్య ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద బేతవోలు సర్పంచ్ వట్టికూటి నాగయ్య జెండా ఊపి ప్రారంభించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చదువుకు దూరమైన పిల్లలందరినీ మళ్లీ బడిలో చేర్పించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ



పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టాలన్నారు. ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు సాధించిన ప్రగతిని తల్లి దండ్రులకు వివరించాలన్నారు.మండలంలోని ఎంపీపీఎస్ కొండాపురం ముందు బడిబాట కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల కొండాపురం ప్రధానోపాధ్యాయులు సురగాని లింగయ్య ప్రారంభించినారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ



పిల్లలను బడికి పంపాలని ప్రైవేట్ పాఠశాల కన్నా మెరుగైన సౌకర్యాలు,మెరుగైన క్లాస్ రూమ్ బోధన,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత భోజనం అన్ని కూడా ప్రభుత్వం నుంచి వస్తున్నాయి కావున గ్రామస్తులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే పంపాలని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓరుగంటి నాగేశ్వరావు, అంగన్వాడి టీచర్ భీమేశ్వరి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# వడ్లూరు గ్రామంలో ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బెజ్జంకి, ఏప్రిల్ 6(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామంలో 211వ భూతులో బూత్ అధ్యక్షులు(వార్డు సభ్యులు )పులి శ్రీకాంత్ గౌడ్ భారతీయ జనతా పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదగడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాంకాల స్వామి, కుంభం శ్రీకాంత్, సింగిరెడ్డి రమణారెడ్డి, బెజ్జంకి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**ప్రజావాణి//నాగార్జున సాగర్// ఏప్రిల్ 06:**నాగార్జున సాగర్ నియోజకవర్గం చలకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, వార్డు మెంబర్ బురుగు రాజయ్య ప్రమాద వశాత్తు తన చేతి వేళ్ళను పోగొట్టుకున్నాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సోమవారం రాజయ్య ఇంటికెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించాడు.నమ్మిన కార్యకర్తలను కాపాడుకోవడం తన బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ఆక్రిడిటేషన్ గుర్తింపు కోసం జర్నలిస్టుల పోరాటం

- పాత్రికేయ వృత్తి దయనీయ దశలోకార్యక్రమాల మధ్య వాస్తవ చిత్రణ
- దాతృత్వం పేరుతో భారీ వసూళ్లు
- పాత్రికేయులకు ప్రాథమిక అవసరమైన అక్రిడిటేషన్ కార్డుల విషయంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వృత్తి వర్గాలు ఆవేదన వ్యక్తం

**జమ్మికుంట ఏప్రిల్ 6 (ప్రజావాణి):**ఇటీవలి కాలంలో వివిధ ప్రారంభోత్సవాలు, కార్యక్రమాల సందర్భంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు పాత్రికేయ వృత్తి పరిస్థితిని ప్రతిబింబించేలా మారుతున్నాయి. డాల్ఫిన్ హోటల్ ప్రారంభోత్సవంలో జరిగిన కొన్ని సంఘటనలు ఈ దిశగా చర్చనీయాంశంగా మారాయి కార్యక్రమానికి విచ్చేసినట్రాన్స్‌జెండర్‌లకు పదిమందికి రూ.11,000 చొప్పున మొత్తం లక్షా పదకొండు వేల రూపాయలు చందాగా ఇవ్వడం జరిగింది. గంగిరెద్దుల వారికి ఒక్కొక్కరికి రూ.3,000 చొప్పున ఆరుగురికి నగదు అందజేశారు. ఇదే సమయంలో కార్యక్రమాన్ని కవర్ చేయడానికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హాజరైన పాత్రికేయులకు కేవలం రూ.500 మాత్రమే ఇవ్వడం గమనార్హం మరోవైపు, కొద్ది సమయంలోనే ట్రాన్స్‌జెండర్ల పేరుతో రూ.11,000 చొప్పున వసూళ్లు జరగడం, సీఎంఆర్ ప్రారంభోత్సవం సందర్భంగా సుమారు మూడు లక్షల రూపాయలు సేకరించారు ఈ పరిణామాలు సమాజంలో వృత్తుల విలువలపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయిఇదిలా ఉండగా గత పదేళ్లుగా ప్రభుత్వాలు పాత్రికేయుల సమస్యలపై తగిన దృష్టి సారించలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలు అందిస్తున్నప్పటికీ, పాత్రికేయులకు ప్రాథమిక అవసరమైన అక్రిడిటేషన్ కార్డుల విషయంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వృత్తి వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి పాత్రికేయ వృత్తిలోకి కొత్తగా వచ్చిన వారు సరైన మార్గదర్శకత లేక ఇబ్బందులు పడుతున్నారని, వృత్తి భద్రత లేకపోవడం, ఆదాయం అస్థిరంగా ఉండడం వంటి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని తెలుస్తోంది. ప్రజాప్రతినిధుల నుంచి కూడా ఆశించిన స్థాయిలో సహకారం లభించకపోవడం మరో సమస్యగా మారిందిసమాజంలో కీలక పాత్ర పోషించే పాత్రికేయ వృత్తి ఇలాంటి పరిస్థితుల్లో కొనసాగడం ఆందోళనకరమని, ఈ రంగానికి తగిన గుర్తింపు, భద్రత, సంక్షేమం కల్పించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సంఘటనలు మానవీయ కోణంలో పరిశీలిస్తే, వృత్తుల మధ్య అసమానతలు, ప్రాధాన్యతల లోపం స్పష్టంగా కనిపిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# దశ దిశ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు

**ముదిగొండ ఏప్రిల్ 6 ప్రజావాణి** ముదిగొండ మండల పరిధిలోని పెద్ద మండవ గ్రామానికి చెందిన కుక్కల లక్ష్మి మార్చి 25వ తారీఖున అనారోగ్యంతోమరణించడం జరిగినది. దశ దిశ కార్యక్రమం పెద్ద మండలం గ్రామంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పగిడి కత్తుల ఈదయ్య మాదిగ పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గూడూరు వీరస్వామి మాదిగ, జొన్నలగడ్డ మునేష్ మాదిగ కట్టకూరి సురేష్ మాదిగ, జయరాజ్ మాదిగ పాల్గొని నివాళులర్పిచారు. వీరితో పాటుగా అమ్మపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ ఊటుకూరి గోపయ్య, సిపిఎం పార్టీ అమ్మపేట గ్రామ శాఖ కార్యదర్శి నంబూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఊటుకూరి గోపయ్య, యాలాద్రి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వడ్డెల్లి కిరణ్ వివిధ పార్టీల నాయకులు యూత్ నాయకులు కుటుంబసభ్యులు కుమార్తెలు:సంగీత,సంధ్య,సోదరులు ఊటుకూరి వెంకటేశ్వర్లు,రాజశేఖర్ మరియు సంఘబిడ్డలు తదితరులు పాల్గొనినివాళులర్పించారు.



# మారుమూల గిరిజన ప్రాంతాల నుండి ఐటీడీఏ దర్బార్లో అర్జీలు

- ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలని యూనిట్ అధికారులకు పీవో ఆదేశాలు
- గిరిజనులు సమస్య పరిష్కారం కోరకు ఎన్నో ఆశలతో గిరిజన దర్బార్లో అర్జీలు

**భద్రాచలం మన ప్రజావాణి (ఏప్రిల్ 06):** గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం రోజు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులకు పంపుతూ, అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత



సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు,జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, తమ పంట భూములలో బోర్లు వేయించుకోవడానికి అనుమతి ఇప్పించుట కొరకు, పోడుపట్టాలలో పేర్లు మార్పు కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు,ఏఎన్ఎం పోస్టుల కొరకు,గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి,



అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి, ఏడిఎంహెచ్ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఏపీఓ పవర్ వేణుగోపాల్, డిటి ఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మినారాయణ, డిటిఎల్టిఆర్ నాగేశ్వరరావు, పివిటిజి అధికారి గన్యా నాయక్, హౌసింగ్ ఏఈ హేమంత్, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, ఇతర శాఖల సిబ్బంది, మోహన్, స్వాతి, హరిత, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బిజెపి మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైనరమేష్ యాదవ్



**జమ్మికుంట ఏప్రిల్ 6 (ప్రజావాణి):** హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన దొంతరవేన రమేష్ యాదవ్ ప్రజా సేవలో ముందుండే నాయకుడిగా పేరుగాంచారు జమ్మికుంట మండలం మాచినపెల్లి గ్రామానికి చెందిన రమేష్ యాదవ్ గ్రామస్థుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ చురుకుగా పాల్గొంటూ ప్రజలతో మమేకమై సేవలందిస్తూ విశేష ఆదరణపొందుతున్నారుసామాజిక సేవా కార్యక్రమాలు పేదలకు సహాయం గ్రామ అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన చూపిన కృషి పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టిని ఆకర్షించడంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించారు స్థానికంగా యువతను ప్రోత్సహిస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన పాత్ర కీలకమని నాయకులు అభిప్రాయపడుతున్నారు ఈ సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల విజయ గణపతి రమేష్ యాదవ్‌కు శాలువా కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో జమ్మికుంట మండలంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆవుల తిరుపతి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోయకొండ అడవిలో దారుణ హత్య

- కుమారుడి కళ్లముందే తండ్రి హత్య



**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 6** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం బోయకొండ సమీపంలోని పక్షిరాజుపురం అటవీ ప్రాంతంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన కలకలం రేపింది. హత్యకు గురైన వ్యక్తి తమిళనాడు రాష్ట్రం గుడియాతం ప్రాంతానికి చెందిన గాంధీ (35)గా గుర్తించారు. అతని నాలుగేళ్ల కుమారుడు సందీప్ కళ్లముందే ఈ ఘటన జరిగినట్లు సమాచారం.పోలీసులు, స్థానికుల కథనం మేరకు... గాంధీ తన భార్య రసాతిని స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు సుమారు 20 రోజుల క్రితం బోయకొండ సమీపంలోని ఆర్ఆర్ కాలనికి వచ్చాడు. అయితే అప్పటికే ఆమెకు అదే కాలనికి చెందిన నరసింహులతో వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తెలుస్తోంది. దీంతో భర్తతో వెళ్లేందుకు ఆమె నిరాకరించడంతో గాంధీ ఇక్కడే ఉంటున్నాడు.ఈ క్రమంలో ఆదివారం రాత్రి నరసింహులు తన స్నేహితులతో కలిసి గాంధీ, అతని కుమారుడు సందీప్‌ను పక్షిరాజుపురం అటవీ ప్రాంతానికి తీసుకెళ్లినట్లు సమాచారం. అక్కడ గాంధీపై దాడి చేసి దారుణంగా హత్య చేసినట్లు అనుమానం వ్యక్తమవుతోంది.సోమవారం ఉదయం చిన్నారి సందీప్ పక్షిరాజుపురం రోడ్డు మార్గం లో అంగన్వాడి కేంద్రానికి చేరుకుని తన తండ్రిని కొట్టారని తెలిపి అక్కడికి తీసుకెళ్లాడు. సంఘటన స్థలానికి వెళ్లి చూడగా గాంధీ మృతదేహం కనిపించడంతో అంగన్వాడి టీచర్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే రూరల్ సీఐ సాయి ప్రసాద్, ఎస్సై చిన్న రెడ్డప్పలు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చుట్టుపక్కల వారిని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గుర్తు తెలియని మహిళ మృతి దేహం లభ్యం

● గుర్తు తెలియని మహిళా మృతి దేహం మిర్జాపూర్ సమీపంలోని కెనాల్ లో లభ్యమైనది..



**నసురుల్లాబాద్ ఏప్రిల్ 6 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో మిర్జాపూర్ గ్రామ శివారులో నిజం సాగర్ 25వ కెనాల్ లో డిస్ట్రిబ్యూటర్ కాలువలో సోమవారము మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మహిళ వయసు 60 సంవత్సరాలు ఉన్నాయి. మహిళ మృతి దేహం నీటిలో తేలుతూ కనిపించినట్టు మండల ఎస్సై రాఘవేందర్ రావు తెలిపారు. ఆమె కాషాయ ఆకుపచ్చ రంగు గల చీర ధరించి ఉండగా తల వెంట్రుకలు నలుపు తెలుపు రంగులో ఉన్నట్టు అయినా వివరించారు. మృతురాలి వివరాలు తెలియలేదని ఎవరైనా గుర్తుపట్టగలిగితే నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు. సంబంధించిన సమాచారం ఈ నెంబర్ కు 871 2686 174 ను సంప్రదించాలని కోరారు.

# చిల్లపల్లిలో పశు వైద్య శిబిరం.



**మంథని. మన ప్రజావాణి.** మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో ఈరోజు పెద్దపెల్లి జిల్లా పశు వైద్య. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది . దీనిలో మూడు నెలలు పైబడిన గేద మరియు గోజాతికి చెందిన 182 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ( గాలి కుంట టీకాలు ) వేయడం జరిగింది అలాగే 21 దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వబడినవి అంతేకాకుండా పశుపోషణ మరియు వివిధ రకాల పశుగ్రాసాలపై సాగుపై పాడి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అని మంతిని మండల పశు వైద్య అధికారి డాక్టర్ పి రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చిల్లపల్లి సర్పంచ్ గోప్ సంతోష్ ఉపసర్పంచ్ మరియు సహాయక సిబ్బంది పాల్గొన్నారు వీరితోపాటు వెటర్నరీ హనుమాన్లు వాక్సీనేటర్ అజయ్ గోపాల మిత్రుల మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంతోనే పేదింటి కలలు సాధ్యం:భీమ్ భరత్

● మాచన్ పల్లి లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



**షాబాద్,ఏప్రిల్ 06 (ప్రజవాణి )** షాబాద్ మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామపంచాయతీ అంతిరెడ్డి గూడలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని సోమవారం చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదలకు సొంతింటి కలను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, షాబాద్ సీనియర్ నాయకుడు రవీందర్, పెంట రెడ్డి, అంబేద్కర్ అవార్డు గ్రహీత కోళ్ళ యదయ్య, భాస్కర్, పోతుగల్ సర్పంచ్ నర్సింలు, మన్మరి సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, మాజీ సర్పంచ్ బుచ్చన్న, బార్ల యదయ్య, దేవాదాయ చైర్మన్ వెంకటయ్య, కొమరబాండ సుభాష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారికి జరిమాన

**ప్రజావాణి శాయంపేట:** పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తులకు, అలాగే రోడ్లపై న్యూసెన్స్ చేసిన వారికి మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారికి ఒక్కొక్కరికి రూ. 5,000/- భారీ జరిమానా విధించారు జరుపుల కిరణ్ నాయక్, నివాసం: సూర్యానాయక్ తండా,శాయంపేటగోల్కొండ నరేష్, నివాసం: వెంకటాపురం, దామెర పై వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ. 5,000/- చొప్పున జరిమానా విధించబడింది. మొత్తం జరిమానా రూ. 20,500/- గా నమోదైంది 2వ తరగతి ఇంచార్జ్ మేజిస్ట్రేట్ మరియు అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి శ్రీవల్లి శైలజ గారు, మరోసారి మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకు పంపిస్తామని కఠినంగా హెచ్చరించారు.

# బూర్గంపహాడ్ ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

● మండల పరిధిలోని సారపాక కేంద్రం ప్రధాన కూడలిలో



**బూర్గంపాడు/మన ప్రజావాణి (ఏప్రిల్ 06):** మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా చేసుకోవడం జరిగింది. బిజెపి సీనియర్ నాయకుడు ఏనుగు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ ప్రస్థానం గురించి వారు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ ఆరవ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి, సోమవారం రోజున దేశంలో అన్ని రాష్ట్రాల్లో విస్తరించి, అనేక రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఎన్.డి.ఏ భాగస్వామ్యంతో పరిపాలన చేస్తూ, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ పరిపాలన కొనసాగుతుంది. అదేవిధంగా నరేంద్ర మోడీ మంచి పరిపాలన చేస్తూ, ప్రపంచ దేశాలలో ప్రజాదరణ పొందిన వ్యక్తి నరేంద్ర మోడీ అని కొనియాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త సమయం ఇచ్చి, పార్టీకి పనిచేసే తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చుక్కపల్లి బాలాజీ, కేసగాని శ్రీనివాస్ గౌడ్, గడ్డం సతీష్, దుప్పటి సురేష్, వెలిశెట్టి రామారావు, కేసుపక్క శ్రీనివాస్, జక్కం సత్యనారాయణ, యాదవుల గోవర్ధన్, కార్యకర్తలు,నరేంద్రమోడీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు ఫీజులు భారీ స్థాయిలో పెంచారు

■ విద్య చెప్పే టీచర్లుకు చాలి చాలని జీతాలు .?
■ విద్యార్ధులకు అవసరమైన క్రీడ మైదానాలు ఇక్కడ ప్రైవేట్ కాలేజీల్లో లేవు..
■ రికార్డుల్లోనే ఆటస్టలాలు
■ మాయ మాటల్లో విద్యాశాఖ అధికారులు









**పలాస ప్రజావాణి ప్రతినిధి:** పలాస మున్సిపాలిటీ పరిధిలోని పలాస జంటా పట్టణాల్లో నీ ప్రవేట్ స్కూళ్లు అలాగే కాలేజీల్లో ఫీజులు భారీ స్థాయిలో పెంచారు.. సర్కారు పాఠశాలల్లో విద్యార్థులకు అనుకున్న స్థాయిలో విద్య అందక పోవడము వల్ల అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలు అలాగే కళాశాలలు కు తమ పిల్లలను మంచి విద్యకోసం పంపిస్తున్నామని ఆయా విద్యార్థులు తల్లితండ్రులు వాపోతున్నారు. ప్రధానంగా ఫీజులు భారీ స్థాయిలో పెంచారు. అయిన విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు అందించి లేక పోవడము వల్ల ఇక్కడ విద్యార్దులు తల్లి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్ధులకు విద్య అభ్యసించే విధానము లో పిల్లలకు మానసిక ఒత్తిడీ పెరిగేలా ఆయా ప్రైవేట్ కాలేజీలు యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారని ఇక్కడ చర్చ జరుగుతుంది. మాయ మంత్రము చేసి పరీక్షల్లో ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను ఫస్ట్ స్థానము లో ఉత్తీర్ణత తెచ్చుకున్నారని తప్పుడు ప్రచారం చేస్తూ అందరినీ మోసము చేస్తున్నారని పలువురు ఆరోపణలున్నాయి వ్యక్తం చేస్తున్నారు..

ప్రభుత్వ స్కూళ్లు లో చదివే విద్యార్థుల కోసము కోట్లాది రూపాయలు వ్యయము జరుగుతుంది ..

ఇక్కడ చదివే ఏడో తరగతీ పిల్లలు మూడో తరగతి పుస్తకాలు చదవలేక పోతున్నారు..

సర్కారు టీచర్లకు లక్షల్లో జీతాలు ..

వారికి చెందిన విద్యార్దులు ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలలో ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కోసము ఏటా కోట్లాది రూపాయలు వ్యయము జరుగుతుంది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కోసము నెలకు లక్షల్లో జీతాలు ప్రభుత్వము ఇస్తుంది. అయిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో చదువు చెప్పే గురువులు విద్య లో నాణ్యత లేదని పలువురు పేర్కొంటున్నారు..నిజానికి ఏడోతరగతి చదువుతున్న విద్యార్థులు మూడో తరగతి పుస్తకాలు చదవలేక పోతున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి.. కొన్ని ప్రవేట్ సంస్థల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

ప్రవేట్ స్కూళ్లు కాలేజీల్లో చదివే విద్యార్ధులకు ఉద్యోగాలు

సర్కార్ బడుల్లో చదువే విద్యార్థులకు ఉద్యగ అవకాశాలు లేవు

కోట్లాది రూపాయలు వ్యయము చేసి నడుపుతున్న సర్కారు బడుల్లో సరైన విద్య అందక ఇబ్బంది పడుతున్న విద్యార్దులు తల్లి తల్లిదండ్రులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.. రోజుకు ఐదు వేల రూపాయలు జీతము తీసుకొంటున్న ప్రభుత్వం టీచర్లు ఆయా స్కూల్లో విద్య అంతంత మాత్రంగా ఉంటుందని విద్యార్దులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.

ప్రైవేటు స్కూళ్ల కాలేజీలు చదివే విద్యార్థులు ఉపాధి అవకాశాలు వస్తున్నాయి.

సర్కార్ బడుల్లో చదువే విద్యార్థులకు ఉద్యగ అవకాశాలు లేవు..

కోట్లాది రూపాయలు వ్యయము చేస్తున్న సర్కారు బడుల్లో చదువే విద్యార్ధులకు ఉద్యగ అవకాశాలు లేవు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వారంతా భవిష్యత్ లో నిరాశలో ఉన్నారు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేటు స్కూళ్లు కాలేజీలు చదివే వారికి ఉపాధి ఉద్యగాలు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి

ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు చదివే విద్యార్ధులకు భవిష్యత్ లో ఉద్యోగాలు వస్తున్నాయని అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఇది ఏమైనా విద్య పై ప్రవేట్ స్కూళ్లు కాలేజీలు చదివే వారికి అలాగే సర్కార్ స్కూళ్లు కాలేజీలు చదివే వారికి సమంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# అతివేగాన్ని మందలించినందుకు గిరిజన యువకుడిపై దాడి

■ కులం పేరుతో దూషణలు.. మహిళలపై కూడా ప్రతాపం
■ మాకు ఎమ్మెల్యే అండ ఉందంటూ కాంగ్రెస్ నేతల బెదిరింపులు
■ బాధితుడు అజ్మీర రాజు పరిస్థితి విషమం
■ నిందితులను కఠినంగా శిక్షించాలని తండావాసుల డిమాండ్





**చెన్నారావుపేట ఏప్రిల్ 05 (ప్రజావాణి):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో అధికార పార్టీ నేతలు సామాన్యులపై తమ ప్రతాపాన్ని చూపిస్తూ దౌర్జన్యానికి దిగారు. బైక్ వేగాన్ని ప్రశ్నించినందుకు ఓ గిరిజన యువకుడిపై కర్రలతో మూకుమ్మడి దాడికి పాల్పడటమే కాకుండా, కులం పేరుతో దూషిస్తూ బీభత్సం సృష్టించిన ఘటన బాపునగర్‌లో కలకలం రేపింది. వివరాల్లోకెళ్తే...బాధితుడు అజ్మీర రాజు తెలిపిన వివరాల ప్రకారం.. అమీనాబాద్ గ్రామానికి చెందిన మంద శ్రావణ్ తన ద్విచక్ర వాహనంపై శంకరం తండా మీదుగా బాపునగర్ రోడ్డులో అతివేగంగా వెళ్తున్నాడు. అదే సమయంలో ఓ చిన్నారి రోడ్డు దాటుతుండగా, శ్రావణ్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ప్రమాదం తృటిలో తప్పింది. ఇది గమనించిన అజ్మీర రాజు..అంత వేగంగా ఎందుకు వెళ్తున్నావు? మెల్లగా వెళ్లవచ్చు కదా అని మందలించాడు. దీంతో ఆగ్రహానికి గురైన శ్రావణ్, రాజుతో వాగ్వాదానికి దిగాడు. విషయం అంతటితో ఆగకుండా శ్రావణ్ తన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలకు ఫోన్ చేసి రప్పించాడు. టవేరా వాహనాల్లో హుటాహుటిన వచ్చిన సర్పంచ్ ధారా రంజిత్, ఉపసర్పంచ్ బండి హరీష్, వార్డు మెంబర్లు సింగరబోయిన కుమార్, దయ్యాల రాజు, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మునుకుంట్ల రమేష్ తదితరులు రాజుపై కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారనీ. అడ్డుకోవడానికి వచ్చిన మహిళలను సైతం చూడకుండా కొట్టారనీ. మాకు ఎమ్మెల్యే అండ ఉంది.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అంటూ లంబాడి కులం పేరుతో బాధితుడిని అసభ్య పదజాలంతో దూషించారని బాధితులు రాజు తెలిపాడు. దాడిలో తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయిన అజ్మీర రాజును గ్రామస్తులు 108 వాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గతంలో కూడా సూర్యాపేట తండాలో మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్, బండి హరీష్ తదితరులు గిరిజనులపై దాడులకు పాల్పడినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. తండావాసులు మండలంలో అధికార పార్టీ నేతల దందాలు,బ్లాక్‌మెయిలింగ్‌లు పెరిగిపోయాయని, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార గర్వంతో దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, బాధితుడికి న్యాయం చేయాలని తండావాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# రేపాక హత్య కేసును ఛేదించిన పోలీసులు

■ వాహనాల తనిఖీలో పట్టుబడ్డ నిందితులు
■ హత్యకు వాడిన గొడ్డలి,రక్తపు బట్టలు, 25 గ్రా బంగారం స్వాధీనం
■ నిందితులను రిమాండ్ కు తరలింపు



**రేగొండ,ఏప్రిల్ 06( ప్రజావాణి):-** మండలంలోని రేపాక గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన హత్య కేసును రేగొండ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. రేపాక గ్రామానికి చెందిన కుర్ర చేరాలు (55) అనే వ్యక్తిని శనివారం అర్ధరాత్రి 1:20 గంటలకు అతని కుమారులు కుర్రే రామ్,లక్ష్మణ్‌లు గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించాడు. పోలీసుల పరిశీలనలో మృతుడు..అదే గ్రామానికి చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధం కొనసాగించడం కారణంగా కుటుంబంలో విభేదాలు ఏర్పడి, పూర్వ వైరం పెరిగినట్లు తెలిసింది. ఈ నేపథ్యంతో నిందితులు ముందస్తు ప్రణాళిక ప్రకారం ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బయటపడింది. ఘటన అనంతరం పరారైన నిందితులను భూపాలపల్లి సీఐ డి. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో రేగొండ పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి, రేగొండ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ సమయంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, రక్తపుమరకలున్న బట్టలు, ఒక టూ వీలర్ వాహనం (TG 08 P 5807), రెండు మొబైల్ ఫోన్లు బాధిత మహిళ నుండి అపహరించిన సుమారు 25 గ్రాముల బంగారు పుస్తెల తాడు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన భూపాలపల్లి సీఐ డి నరేష్ కుమార్ , ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.కరుణాకర్ రావు,రేగొండ ఎస్సై డి.సుధాకర్ రేగొండ పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ఘనంగా బిటి రణదివే వర్ధంతి

● కార్మిక వర్గ పోరాట స్ఫూర్తి ప్రదాతకు నివాళులు. ● కార్మిక సంఘం సీఐటీయు.



**రామగుండం,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 06:** భారత కార్మిక వర్గ ఉద్యమ దిగ్గజం,సీఐటీయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ప్రముఖ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త కామ్రేడ్ బి.టి. రణదివే వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జి టు ఏరియా కార్యాలయం వద్ద బి.టి. రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి, నాయకులు మరియు కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కార్మిక హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను,త్యాగాలను గుర్తు చేస్తూ,ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక,కార్మిక వ్యతిరేక విధానాలపై బి.టి.ఆర్ చూపిన బాటలో పోరాడాలని పిలుపునిచ్చారు,నేటి మారుతున్న కాలంలో కార్మిక చట్టాల సవరణలను అడ్డుకుని,కార్మికుల వేతనాలు,హక్కుల కోసం ఐక్యంగా ఉండాలని, బి.టి.ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భూమయ్య,లక్ష్మి రాజం, వినేష్,ఈ. శివకుమార్, సారంగం,శ్రవణ్ కుమార్,శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఆశ్రమ పాఠశాల వద్ద రాత్రి వేళల్లో పోలీసు గస్తీ పెంచాలి

- ఎస్ఐకి వినతిపత్రం అందజేసిన ప్రిన్సిపాల్ చందు, ఉపాధ్యాయులు
- బెల్ట్ షాపుల వద్ద ప్రభుత్వ ఉద్యోగులు కనిపిస్తే కఠిన చర్యలు
- ఎస్ఐ హెచ్చరిక
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టీకరణ





**పాల్వంచ/మన ప్రజావాణి (ఏప్రిల్ 06):** పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గిరిజన ఆశ్రమ పాఠశాల, గిరిజన స్పోర్ట్స్ స్కూల్ పరిసరాల్లో రాత్రి సమయాల్లో పోలీసు పెట్రోలింగ్ పెంచాలని కోరుతూ గిరిజన స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ చందు, ఉపాధ్యాయ బృందం స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)కు సోమవారం రోజు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా రాత్రి వేళల్లో నిరంతర గస్తీ అవసరమని వారు విన్నవించారు.

బెల్ట్ షాపుల వద్ద ప్రభుత్వ ఉద్యోగులా?

వినతిపత్రం స్వీకరించిన అనంతరం ఎస్ఐ స్పందిస్తూ, పలు ఆసక్తికరమైన, ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విధుల్లో ఉండాల్సిన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు తమ పనివేళల తర్వాత లేదా, విధి నిర్వహణ సమయంలో బెల్ట్ షాపుల వద్ద కనిపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్ఐ అసహనం వ్యక్తం చేశారు. రాత్రిపూట విద్యార్థులకు స్టడీ అవర్స్ ముగిసిన తర్వాత రాజాపురం సెంటర్ లేదా, ఇతర బహిరంగ ప్రదేశాల్లో, మందు దుకాణాల వద్ద ఏ ప్రభుత్వ ఉద్యోగి కనిపించినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. అటువంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎస్ఐ వ్యాఖ్యల నేపథ్యంలో, కిన్నెరసాని పరిసరాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతాయుతమైన వర్గాలు కోరుతున్నాయి. విధులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం లేదా, బహిరంగంగా మద్యపాన కేంద్రాల వద్ద కనిపించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ చందుతో పాటు ఉపాధ్యాయులు డి. సతీష్ ఎస్ఏ, ఎం.బాలు ఎస్ఏ, ఎస్. బాలసుబ్రమణ్యం పిడి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టిన నేల కోసం సేవా యజ్ఞం ఆలయ ఫౌండేషన్

- తహసీల్దార్ కార్యాలయంలో బెంచీలుఏర్పాటుఅభినందనలు వెల్లువ





**జమ్మికుంట ఏప్రిల్ 6 ( ప్రజావాణి)** వీణవంక మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రెండు బెంచీలుఏర్పాటు చేశారు అదేవిధంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఒక బెంచీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ ఆదేశాల మేరకు, కోఆర్డినేటర్ గాదె గుణసాగర్. నేతృత్వంలో జరిగింది ఈ సందర్భంగా గుణసాగర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆలయ ఫౌండేషన్ ద్వారా పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు, వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారుగతంలో ఘన్ముక్ల మోడల్ స్కూల్ ఘన్ముక్కుల గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాలకు మంచిస్పందనలభించిందన్నారువిద్య, వైద్యం ఉపాధి లక్ష్యాలతో ఆలయ ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో పనిచేస్తూ కూడా పుట్టిన గడ్డపై సేవ చేయడం నరహరి గొప్పతనమని ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వీణవంక తహసీల్దార్ దాసరి రాజమౌళి వల్బాపూర్ గ్రామ సర్పంచ్ అందె శ్రీమతి కుమార్ పల్లె బోయిన రాజ్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్గాం లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- మండల అధ్యక్షులు ఈగేవార్ భీమయ్య ఆధ్వర్యంలో



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి (ఏప్రిల్ 06):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని అంతర్గం గ్రామంలో భారతీయ జనతా శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా చేసుకోవడం జరిగింది. బిజెపి సీనియర్ మండల అధ్యక్షులు ఈగేవార్ భీమయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భీమయ్య మాట్లాడుతూ...... భారతీయ జనతా పార్టీ ప్రస్థానం గురించి వారు మాట్లాడుతూ..... 1980 ఏప్రిల్ ఆరవ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి, సోమవారం రోజున దేశంలో అన్ని రాష్ట్రాల్లో విస్తరించి, అనేక రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఎన్.డి.ఏ భాగస్వామ్యంతో పరిపాలన చేస్తూ, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ పరిపాలన కొనసాగుతుంది. అదేవిధంగా నరేంద్ర మోడీ మంచి పరిపాలన చేస్తూ, ప్రపంచ దేశాలలో ప్రజాదరణ పొందిన వ్యక్తి నరేంద్ర మోడీ అని కొనియాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త సమయం ఇచ్చి, పార్టీకి పనిచేసే తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగు గొండ, బాలరాజ్, మహేందర్, రాందాస్, శివాజీ, రుక్కయ్య, లక్ష్మణ్, విట్టల్, సాయి గొండ, హనుమన్లు తదితరులు కార్యకర్తలు, నరేంద్రమోడీ అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**చెన్నారావుపేట ఏప్రిల్ 6 (ప్రజావాణి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని అక్కల్ చెడ గ్రామంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో బూత్ అధ్యక్షులు పడిందం హరి కృష్ణ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో బిజెపి పాత్ర కీలకమని, కార్యకర్తలే పార్టీకి బలమని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు మెంబర్ కోరే మల్లయ్య, సంకెళ్ల ఉప్పలయ్య, కరెడ్ల గణేష్, సదానందం, సతీష్, రాజు, రాజశేఖర్, రాకేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో సెక్యూరిటీ గార్డుల ఆందోళన

- 220 కుటుంబాలు ఉపాధి కోల్పోయిన దుస్థితి
- కొత్త టెండర్ వెంటనే పిలవాలని సిఐటియు డిమాండ్
- పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక




**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 6:** మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల కొత్త టెండర్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా దాదాపు 220 కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యపై ఎస్సికెఎస్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, ఆందోళనకు పిలుపునివ్వగా, భారీ సంఖ్యలో సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు. సోమవారం మందమర్రి మార్కెట్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేసిన అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోరాటానికి మద్దతుగా సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీతో పాటు మున్సిపల్ యూనియన్ నాయకులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులను టెండర్ ఆలస్యాన్ని కారణంగా చూపిస్తూ ఉపాధి నుంచి దూరం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులుగా "రేపు, మాపు" అంటూ టెండర్ ప్రక్రియను లాగడం వల్ల కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. సంస్థ ఆస్తులను కాపాడే సెక్యూరిటీ గార్డులకే పని రక్షణ లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఏరియా జిఎం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త టెండర్ పిలిచి, పాత కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాలన్నింటినీ, ప్రజల మద్దతును కూడగట్టి పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, బెల్లంపల్లి మండల కార్యదర్శి చల్లూరి దేవదాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాసర్ల రాజాలింగు తదితరులు, పెద్ద సంఖ్యలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న సర్పంచ్ నాగనాథ్



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి ఏప్రిల్ 06** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కంతాలి గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగనాథ్ సోమవారం రోజున గ్రామాన్ని పరిశుభ్రంలో ముందంజ ఉంచడానికి ముళ్ల పొదలను తొలగించారు. చెత్తాచెదరాన్ని తొలగిస్తూ, మురికి కాలువలను శుభ్రం చేయిస్తూ, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా చేయించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ నాగనాథ్ మాట్లాడుతూ...... నాపై నమ్మకంతో గెలిపించిన నా గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అందగా ఉంటానని గ్రామాన్ని అభివృద్ధికి నా వంతు సహకారం ఉంటుందని గ్రామాన్ని అన్ని విధాలుగా పరిశుభ్రంగా ఉంచుకుంటామని ఊరు బాగుంటే ప్రజలు బాగుంటారని ఈ సందర్భంగా సర్పంచ్ నాగనాథ్ మాట్లాడడం జరిగింది..

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల, ఆదివాసీల హక్కులను కాపాడాలి

- 8 లక్షల ఎకరాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి
- ప్రెస్ మీట్ లో తుడుం దెబ్బ నాయకుల డిమాండ్




**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 6:** గిరిజన,ఆదివాసి, తుడుం దెబ్బ నాయకులు సోమవారం రోజున మందమర్రి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి గంట సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంజి రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పటికీ గిరిజనులకు ఎలాంటి న్యాయాలు చేకూరడం లేదని దుయ్యబట్టారు. ఈ ప్రాంతాలు మొత్తం ఐదవ షెడ్యూల్ ప్రాంతాలుగా ఉన్నాయని, ఇక్కడ మూడు చట్టాలు అమలులో ఉన్నప్పటికీ గిరిజన భూములు అన్ని గిరిజనేతరుల చేతుల్లో ఉన్నాయని తెలిపారు. సీలింగ్ యాక్ట్ అమలు చేయాలని, ఆదివాసుల భూములను వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. 8 లక్షల ఎకరాలకు పట్టాలు ఇప్పటికీ ఇవ్వలేదని, వాటిని తక్షణమే అప్పగించాలని, పోడు భూముల పట్టాలు ఆదివాసులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణనను నిర్వహిస్తున్నాయని, అన్ని వర్గాల వారు ఆదివాసీలను హిందువులుగా గుర్తిస్తున్నారని, వాస్తవానికి ఆదివాసీలకు మతం లేదని,విగ్రహారాధనకు మేము వ్యతిరేకులమని, మేము అడవి ప్రాంతంలో ఉంటూ చెట్లు పుట్టలను పూజించే వారిమని, కావున ఆదివాసీలను ఆదివాసి మతంగా గుర్తించాలని, ఎలాగైతే ఇతర మతస్తులు ఉన్నారో ఆదివాసీలను కూడా అదేవిధంగా ప్రత్యేకమైన మతంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కుల గణనలో ఆదివాసీలకు ప్రత్యేక స్థానం కల్పిస్తే దాని ద్వారా ఆదివాసిలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత సాదా బైనామా ద్వారా భూములు రిజిస్ట్రేషన్ జరిగాయని, ఏజెన్సీ ప్రాంతాలలో కూడా దీన్ని అమలు చేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతాలలో దీనిని అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. జీవో నంబర్ మూడుని సుప్రీంకోర్టు కొట్టి వేసిందని,దాని స్థానంలో ఇంకొక జీవోను ఏర్పరిచి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేకూర్చాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త నియోజకవర్గాలకు బాటలు వేస్తున్నాయని, ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతాలను, మండలాలను కలుపుకొని కొత్త నియోజకవర్గం గా ఏర్పరిచి శాసనసభ స్థానాలను, ఎంపి స్థానాలను ఏర్పాటు చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది నియోజకవర్గాలలో ఈ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. తుడుం దెబ్బ నాలుగు వర్గాలు గా విడిపోయిందని, ఇలా ఉండడం వలన మనకు న్యాయం జరగడం లేదని, అందరం ఐక్యం కావాలని అన్ని వర్గాల ఆదివాసులను కలుపుకొని అందరం ఏకం కావాలని,దానికోసం మే మూడవ తేదీన వరంగల్ గిరిజన భవన్ లో భారీ ఎత్తున మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్ని వర్గాల ఆదివాసీలు ఈ సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు మందమర్రి ప్రాంతం ఏజెన్సీ ప్రాంతంగా ఉందని, ఇక్కడ గ్రామపంచాయతీ లేక స్థానిక ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని, ఎలాగైతే భద్రాచలం, పాల్వంచ, అసిఫాబాద్ ప్రాంతాలలో మేజర్ గ్రామపంచాయతీగా ఏర్పరిచారో మందమర్రి ని కూడా మేజర్ గ్రామపంచాయతీగా ఏర్పరచాలని కోరారు. ఉమ్మడి అదిలాబాద్ లోని మంచిర్యాల లేదా ఆసిఫాబాద్ లను పార్లమెంట్ నియోజకవర్గాలుగా ఏర్పాటు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు న్యాయం జరిగే దాకా పోరాటాలు కొనసాగుతానే ఉంటాయని, ఆదివాసి హక్కులను సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టెం కన్నయ్య తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పుర్ర బాకా వెంకటరత్నం రాష్ట్ర నాయకులు, ఈశం కృష్ణ రాష్ట్ర నాయకులు, పెద్ది భార్గవ్ నాయక కోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, భీమిని సంజీవ్ నాయక ఫోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కార్యదర్శి, మేసినేని పోశం మందమర్రి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మమ్మరంగా వాహనాలను తనిఖీలు చేసిన ఎస్ఐ రాఘవేంద్రరావు.



**నసురుల్లాబాద్ ఏప్రిల్ 6 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ప్రధాన రహదారులైన బాన్సువాడ.. నిజామాబాద్ భారత్ పెట్రోల్ బంక్ వద్ద వాహనాలను స్థానిక ఎస్సై రాఘవేంద్ర సోమవారము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పత్రాలు లేని వాహనాలను నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్టు తెలిపారు. అలాగే ద్విచక్ర వాహదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్ లను వసూల్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వేణుగోపాలస్వామికి వెండి కవచం బహుకరణ ఘనంగా ప్రత్యేక పూజలు



**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 06** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం లోని రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య వెండి కవచ బహుకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పట్టణానికి చెందిన దాతలు శ్రీరామ్ గోపాల్, శ్రీరామ్ జగదీష్ హిమబిందు, కుటుంబ సభ్యులు స్వామివారిపై అపార భక్తితో రూ. 2.10 లక్షల విలువైన వెండి వక్షకవచాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. దాతలతో పాటు గ్రామ పెద్దలు జీవన్ ప్రకాష్, కడియాల రాజన్న, బంకు రాజన్న, రంగబాబు తదితరులు పాల్గొని, వెండి కవచాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులకు అందజేశారు. అనంతరం అర్చకులు స్వామివారికి నూతన వెండి కవచాన్ని అలంకరించి, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దర్శనం చేసుకొని ఆశీర్వాదాలు పొందారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు, భక్తులు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామివారికి వెండి కవచం సమర్పించడం ద్వారా దాతలు తమ భక్తిని చాటుకోవడంతో పాటు, ఆలయ అభివృద్ధికి తోడ్పాటునిచ్చినట్లు అర్చకులు, గ్రామస్థులు అభినందించారు.

# అంగన్వాడి కేంద్రంలో మహిళలు గర్భిణీలు బాలింతలు చిన్నారుల తల్లుల కోసం విస్తృత అవగాహన

- వార్డు కౌన్సిలర్ బత్తు ల లక్ష్మణ్





**జమ్మికుంట ఏప్రిల్ 6 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రజా పాలనలో భాగంగా 17వ వార్డు లో అంగన్వాడి కేంద్రంలో మహిళలు గర్భిణీలు బాలింతలు చిన్నారుల తల్లుల కోసం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో మే 17 వ వార్డు కౌన్సిలర్ భక్తుల లక్ష్మణ్ మీ 17వ వార్డు కౌన్సిలర్ బత్తు ల లక్ష్మణ్ గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# మందమర్రి మార్కెట్ లో చలివేంద్రం ఏర్పాటు



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 6:** మందమర్రి మార్కెట్ ఆంధ్ర బ్యాంక్ ఆవరణలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. కదలి రామయ్య, మాదిరెడ్డి మాధవరావు,తాడికొండ డేవిడ్ రాజు,తమ్మిశెట్టి సుభాష్ ల జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ మండు టెండల్లో వేసవి దాహాన్ని దృష్టిలో పెట్టుకొని దాతలు శ్రీనివాస్,సుకుమార్, లూథర్,విజయ్ కుమార్ లు ఈ కార్యక్రమనికి ముందుకు వచ్చారుని. తమ తండ్రుల జ్ఞాపకార్థం సేవ చేయడం గొప్ప విషయంఅని అన్నారు, మందమర్రి ప్రజలు ఈ చలివేంద్రం ఉపయోగించుకోవాలని, ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యం ఇక్కడ మంచినీరు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

మంగళవారం ,
ఏప్రిల్ 07 , 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



## మంతిని లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

- మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్.




**మంతిని. మన ప్రజావాణి.** మంథని లో ఈరోజు భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంతిని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ పట్టణ అధ్యక్షులు సబ్బుని సంతోష్ గార్ల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది . జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి బిజెపి కార్యకర్తలతో మంతిని పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా భారతీయ జనతా పార్టీ 47 ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండ సత్య ప్రకాష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ సామల అశోక్ ఎడ్ల సాగర్ రేపాక శంకర్ ఎలుక సదానందం రాజశేఖర్ భోసెల్లి మౌనిక బూడిద తిరుపతి సంతోష్ సతీష్ విష్ణు శ్రీధర్ ఆనంద్ రమేష్ పావని తదితరులు పాల్గొన్నారు

## డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రేపు అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష విజయవంతం చేయాలని

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




**జమ్మికుంట ఏప్రిల్ 6 (ప్రజావాణి):**హుజురాబాద్ లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగారేపు7/04/26ఉదయం10 గంటల నుండి 08/04/26 ఉదయం 19గంటల వరకు అంబేద్కర్ చౌరస్తాలో నిరాహారదీక్ష చేపడుతున్నాను హుజురాబాద్ నియోజకవర్గంలోని 108 గ్రామ పంచాయతీల ప్రజలు, పార్టీలకు అతీతంగా అక్కచెల్లెమ్మలు అన్నదమ్ములు యువకులు రైతులు తాతలు అవ్వలు ప్రతి ఒక్కరూ ఈ నిరసనలో పాల్గొని తమ మద్దతు తెలపాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నానుఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు అయితే హుజురాబాద్ ప్రజల ఆరోగ్యం పర్యావరణం వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటాయి. కరోనా వైరస్ కంటే కూడా ఈ డంపింగ్ యార్డ్ ప్రమాదకరం అని ప్రజలందరూ గుర్తించాలికాబట్టి ప్రజలందరూ రేపు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు భారీగా తరలి వచ్చి ఈ ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని మనవి చేస్తున్నానుమీ అందరి సహకారంతో హుజురాబాద్ భవిష్యత్తును కాపాడుకుందాంపాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**చెన్నారావుపేట ఏప్రిల్ 06 (ప్రజావాణి):**అనారోగ్య సమస్యలు కంటిచూపు మందగించడంతో మనస్తాపానికి గురైన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనాపురంగ్రామంలో చోటుచేసుకుంది. మృతుడి కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన కనుగుల రమేష్ (50) వృత్తిరీత్యా రైతు. గత కొంతకాలంగా ఆయనకు కంటిచూపు సరిగా లేకపోవడంతో పలు ఆసుపత్రుల్లో చూపించుకున్నా ఫలితం లేకపోయింది. దీనికి తోడు ఇతర ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురై మద్యానికి బానిసయ్యారు.ఈ క్రమంలో ఈనెల 1వ తేదీ సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఏప్రిల్ 5 ఆదివారం సాయంత్రం రమేష్ మృతి చెందారు. మృతుడి కుమారుడు సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

## ఘట్కేసర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు






**ఘట్కేసర్ ఏప్రిల్ 6 (ప్రజావాణి):**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు నీళ్లు తాగడానికి ఇబ్బంది పడుతున్నారు కాబట్టి గురుకుల కాలేజ్ గేటుకు ఆనుకొని ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఈ కార్యక్రమ దాతలు లయన్ బోగా శ్రీలక్ష్మిహరినాథ్ మరియు ఉడుత హిమబిందునవిన్. లక్ష్మీ మరియు బిందు మాట్లాడుతూ ఎండాకాలంలో గురుకుల్లో పరిసర ప్రాంతాల్లో నీళ్లు లేకపోవడం వల్ల ప్రతి ఒక్కరు నీటిని వెతకడం గమనించి ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చలివేంద్రంతో గురుకుల్ వాల్కర్ అసోసియేషన్, ఆటలాడుకునే పిల్లలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెసిడెంట్ లయన్ సారా శ్రీనివాస్ గౌడ్. ట్రెజరర్ లయన్ బచ్చు ప్రమోద్ గుప్తా,వైస్ ప్రెసిడెంట్ లయన్ రేసు లక్ష్మారెడ్డి, మెంబర్షిప్ ప్రెసిడెంట్ బచ్చు నగేష్ గుప్తా , ఎస్ రాజు, చందుపట్ల లక్ష్మ రెడ్డి, నాగిళ్ళ నర్సింగ్ రావు, ఎస్ మురళి గౌడ్, హరినాథ్ బోగ వెంకటేష్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం దిశా సర్వసభ్య సమావేశం

- జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 06):** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పురోగతిపై సమగ్ర సమీక్ష కోసం బుధవారం దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తేదీన ఉదయం 11.00 గంటలకు ఐడీఓసీ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఈ సమావేశాన్ని మధ్యాహ్నం 3.00 గంటలకు నిర్వహించాలని నిర్ణయించగా, పరిపాలనా కారణాల వల్ల సమయాన్ని సవరించి ఉదయం 11.00 గంటలకు మార్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, సభ్యులు ఈ మార్పును గమనించి సమయానికి హాజరు కావాలని సూచించారు.ఈ సమావేశం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనుండగా, కో–చైర్మన్‌గా మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొననున్నారు. శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, మున్సిపల్ మేయర్స్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతి, నిధుల వినియోగం, లక్ష్యాల సాధన, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై విస్తృతంగా చర్చించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలు, వివరాలతో సమావేశానికి సిద్ధంగా హాజరు కావాలని ఆదేశించారు.

# ఆ ప్లాట్ వ్యవహారంలో బిగిస్తున్న ఉచ్చు

- మళ్లీ లిఖితపూర్వక కోసం అందిన ఆదేశాలు
- ఐదు రోజుల్లో నివేదిక అందించాలని చింతకాని ఎంపీ ఓను ఆదేశించిన డిపిఓ
- పందిళ్ళపల్లి వయా ఖమ్మం మధిర మాటూరు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న వ్యవహారం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి ప్లాట్ వ్యవహారంలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎటువంటి ముటేషన్లు అనుమతులు లేకుండా 2009 2010 సంవత్సరంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన నాగేంద్రబాబు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పంచాయతీ రికార్డులను తారుమారు చేసి పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబానికి చెందిన ప్లాట్ లో రేకుల షెడ్డు తో పాటు మేకలు గొర్రెలు ఉండే పాకను చూపించి అక్రమంగా నెంబరు కేటాయించారని బాధితులు ఆరోపణలు మేరకు బాధితుల వద్ద ఉన్న ఆధారాలతో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో బాధితులు కలెక్టర్కు ఫిర్యాదు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో స్పందించిన జిల్లా కలెక్టర్ నాటి డిపిఓ సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించిన నేపథ్యంలో డిపిఓ ఈ ఏడాది జనవరి నెలలో మొదటిది దఫా విచారణ చేసి బాధితుల నుండి వివరాలు సేకరించారు. అనంతరం ఫిబ్రవరి 6 తారీఖున మరొక దఫా విచారణ స్థానిక ఖమ్మం కలెక్టరేట్లోని డిపిఓ కార్యాలయంలో బాధితులు ఆనాడు విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు సమక్షంలో డిపిఓ క్షుణ్ణంగా విచారణ చేసి గ్రామపంచాయతీ రికార్డులలో చోటు చేసుకున్న అవకతవకలపై మరియు ఎటువంటి లింకు డాక్యుమెంట్లు ముటేషన్లు లేకుండా 2009 2010 సంవత్సరంలో గ్రామానికి చెందిన మహిళకు హక్కులు కల్పించినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మధిర మండలం మాటూరు లో విధులు నిర్వహిస్తున్న బండి నాగేంద్రబాబుకుషోకాజ్ నోటీస్ జారీ చేశారు. అనంతరం అనేక మలుపులు అనంతరం షోకాజ్ నోటీసుకు నిర్దేశించిన గడువు ప్రకారం సదరు పంచాయతీ కార్యదర్శి వ్యవహరించలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అనంతరం ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుండి మధిర ఎంపీడీవో కార్యాలయంకు షో కాజ్ నోటీసుపై వివరణ కోరుతూ అధికారికంగా లేఖ అందటంతో మండల పరిషత్ మధిర కార్యాలయం నుండి సదరు పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీస్ చేరినట్లు మండల పరిషత్ అధికారులు ధ్రువీకరించి ఆ మేరకు జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం తెలుపుతూ లేఖ అందించినట్లు తెలిసింది. గత సంవత్సరం సెప్టెంబర్ నుండి నడుస్తున్న వ్యవహారంలో జిల్లా స్థాయి అధికారుల విచారణల అనంతరం అక్రమాలు చోటు చేసుకున్న పందిళ్ళపల్లి పంచాయతీ రికార్డులు ప్రకారం నాటి పంచాయతీ కార్యదర్శి స్టేట్మెంట్లు లిఖిత పూర్వకంగా రికార్డు చేయాలని ఆదేశిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుండి ఈ నెల నాలుగో తారీఖున ఆదేశాలు అందినట్లు బాధితులకు సమాచారం అందింది. ఈ ఆదేశాల ప్రకారం ఐదు రోజుల వ్యవధిలో రికార్డులను అనుసరించి లిఖితపూర్వకంగా సదరు పంచాయతీ పంచాయతీ కార్యదర్శినుండి లిఖితపూర్వకంగా స్టేట్మెంటు రికార్డ్ చేసి అందజేయాలని ఆదేశించారని సమాచారం. కాగా బాధితులు 2004 సంవత్సరం చివరిలో ఓ సామాజిక వర్గానికి చెందిన కుటుంబ సభ్యుల నుండి ఖాళీ స్థలంలో కొనుగోలు చేసినట్లు బాధితులు తమ వాంగ్మూలంలో ఆధారాలతో సహా జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించారు. అంతేకాక పంచాయతీ రికార్డులు దగ్ధమైన సమయంలో మరో పంచాయతీ కార్యదర్శి రెవిన్యూ పంచాయతీ విధులు నిర్వహించినట్లు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా పందిళ్ళపల్లి పంచాయతీ రికార్డులలో అక్రమాలకు పాల్పడిన సదరు పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ రికార్డులను నిర్లక్ష్యంగా నిర్వహించారని హక్కులు లేని వారికి హక్కులు కల్పించాలని కొందరు బాధితులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గుట్టు చప్పుడు కాకుండా రికార్డులలో నమోదు.. ఆపై ఇటీవల గిఫ్ట్ రిజిస్ట్రేషన్ రుణం పొందిన వ్యవహారం పట్ల బాధితులు సామాజిక కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని అక్రమాలకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు బాధితులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు.






GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT COLLECTOR, KHAMMAM

Rc.No.P5/1699/2025, Date.12.02.2026

SHOW CAUSE NOTICE

Sub:- Establishment - Panchayat Secretaries – Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapally of Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira Mandal -Showing negligence in performing his legitimate duties Explanation called for - Show cause notice – issued.

Ref:- Memo.No.A1/132/2025, of the Divisional Panchayat Officer, Khammam, Dated:19.01.2026.

* * *

Based on the written statement of the Sri Bandi Nagendra Babu, the then Panchayat Secretary of GP Pandillapally now working at Gram Panchayat Matoor of Madhira Mandal, it is observed that, house bearing No.1-62 was existing prior to his tenure in the name T.Ramayya and after death of the individual, he has mutated the same in the name his wife Smt T.Krishnaveni as per death certificate and documents. The proofs and old records were destroyed in intentional fire accident in the year 2010-11 and police case was also filed and registered in the matter. But no proofs submitted in the enquiry.

In spite of issuing several instructions on importance of maintaining of records of the Gram Panchayat the Panchayat Secretary has failed to maintain records safely in Gram Panchayat Pandillapally of Chinthakani Mandal, which shows his gross negligence and disobedience in discharging his legitimate duties as per the job chart of the Panchayat Secretary.

Keeping in view of the above, Sri Bandi Nagendra Babu, the then Panchayat Secretary of GP Pandillapally now working at Gram Panchayat Matoor of Madhira Mandal is hereby called upon to explain the reasons as to why disciplinary action should not be taken against him on the above said negligence in discharging her legitimate duties. The individual should submit his written explanation within (7) days from the date of receipt of this show cause notice, failing which, disciplinary action will be initiated under TS CCA Rules.

The Mandal Parishad Development Officer, M.P.P, Madhira is requested to serve the show cause notice against the said Panchayat Secretary and submit the served copy to this office.

for District Collector (PW),
Khammam

To
Sri B.Nagendra Babu the then Panchayat Secretary of Gram Panchayat Pandillapally Chinthakani Mandal and now working at Gram Panchayat Matoor of Madhira (Through the MPDO, M.P.P, Madhira).
The Mandal Parishad Development Officer, M.P.P, Madhira. Chinthakani.
Copy to the Mandal Panchayat Officer, Chinthakani and Madhira.
Copy to the Divisional Panchayat Officer, Khammam.
Copy to the Addl.Collector (L.B), Khammam for information.



GOVERNMENT OF TELANGANA,
OFFICE OF THE DISTRICT PANCHAYAT OFFICER KHAMMAM

Rc.No.P5/1699/2025, Date:- .02.2026.

NOTICE

Sub: - Gram Panchayats – GP Pandilapalli of Chinthakani Manda- Complaint Petition of Sri T.Veerabhadram and Smt T.Jyothi on encroachment including in GP Records and Registration –The DLPO, Khammam has submitted report - Conduct of hearing on 06.02.2026 at 11.00 AM in IDOC Collectorate, Khammam – intimation – Reg.

Ref: - Memo.No.A1/132/2025, of the Divisional Panchayat Officer, Khammam, Dated: 19.01.2026

* * *

The attention of the Mandal Panchayat Officer, Chinthakani, and Panchayat Secretary, Gram Panchayat Pandillapalli of Chinthakani Mandal are invited to the reference cited, wherein the Divisional Panchayat Officer, Khammam has submitted report on Complaint of Sri T.Veerabhadram and Smt T.Jyothi on encroachment including in GP Records and Registration

Therefore, the Petitioner i.e Sri T.Veerabhadram and Smt T.Jyothi, R/o Cheruvumadaram Gram Panchayat of Nelakondapally Mandal and Smt T.Krishnaveni, W/o late Ramayya, R/o H.No1-62, Pandillapally village, Chintakani Mandal, Khammam District are directed to attend to the hearing on **06.02.2026 at 11.00 AM** at O/o DPO, Khammam, IDOC New Collectorate, Khammam along with relevant records.

The Mandal Panchayat Officer, Chintakani and Panchayat Secretary, Gram Panchayat, Pandillapally, Chintakani Mandal, Sri B.Nagendra Babu, the then Panchayat Secretary, Gram Panchayat Pandillapalli of Chinthakani, now working at GP Matoor, Madhira Mandal are hereby directed to attend to the hearing on **06.02.2026 at 11.00 AM at o/o DPO, Khammam in IDOC, New Collectorate, Khammam** along with connected records and also informed to the both parties to attend the hearing without fail.

District Panchayat Officer(FAC),
Khammam.

To
Sri T.Veerabhadram and Smt T.Jyothi, R/o Gram Panchayat Cheruvumadaram, Nelakondapally Mandal.
Smt T.Krishnaveni, W/o late Ramayya, R/o H.No1-62, Gram Panchayat Pandillapally, Chinthakani Mandal, Khammam District.
Sri B.Nagendra Babu, the then Panchayat Secretary, Gram Panchayat Pandillapalli Chinthakani, now working at GP Matoor, Madhira Mandal.
The Panchayat Secretary Gram Panchayat Pandillapally, Chintakani Mandal.
The Mandal Panchayat Officer, Chintakani.
The Divisional Panchayat Officer, Khammam.
Copy submitted to the Addl. Collector (LB), Khammam for favor of kind information.
Copy submitted to the District Collector, Khammam for favor of kind information.



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT PANCHAYAT OFFICER, KHAMMAM

Memo.No.P5/1699 /2025 Date: 4 .04.2026.

Sub:- Gram Panchayats – GP Pandillapally of Chinthakani Mandal – Complaint petition of Sri T.Veerabhadram & Smt T.Jyothi regarding encroachment and inclusion in GP records and registration – Enquiry conducted by the DLPO, Khammam – Report submitted – Hearing conducted on 06.02.2026 at 11:00 AM at IDOC, New Collectorate, Khammam – Show cause notice issued to the then Panchayat Secretary – Explanation submitted – Remarks called for – Reg.

Ref:- 1. Enquiry Report Rc.No.A1/132/2025 of Divisional Panchayat Officer, Khammam, Dated:19.01.2025.
2. This Office Show cause notice Rc.NO. P5/1699 /2025, Dated:12.02.2026
3. Explanation of the individual, Dated:29.03.2026.

& & &

The Immediate attention is invited to the references cited, Sri B.Nagendra Babu, the then Panchayat Secretary of Gram Panchayat Pandillapally, Chintakani Mandal and presently working at Gram Panchayat Matoor of Madhira Mandal has submitted his explanation vide reference 3rd cited in response to the showcause notice issued in connection with the enquiry conducted by the Divisional Panchayat Officer, Khammam on the complaint of Sri T.Veerabhadram and Smt T.Jyothi residents of Cheruvumadharam, Nelakondapally Mandal.

Therefore, while enclosing a copy of the written statement of the individual (during the enquiry) and explanation of the individual, the Mandal Panchayat Officer, Chinthakani is directed to submit remarks on the explanation and written statement of the then Panchayat Secretary within (5) days to this office, for taking necessary action in the matter.

Encl: (As above)

District Panchayat Officer(FAC),
Khammam.

To
The Mandal Panchayat Officer, Chinthakani,
Copy to the Mandal Parishad Development Officer, M.P.P. Chinthakani
Copy to the Divisional Panchayat Officer, Khammam,

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండ కూడదు.
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- ఈట్ రైట్ కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలి.
- మెనూ ప్రకారం 100 శాతం ఆహారం అందించాలి.



**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 06:**పెద్దపల్లి జిల్లాలో సుమారు 12 వేల మంది విద్యార్థులు రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్నందున,వారికి అందించే ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కేజీబీవీ, గురుకుల విద్యాసంస్థలు, ఆదర్శ పాఠశాలల వంట మనుషులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... ఆహార విషబాధ,వాంతులు, తాగునీటి సమస్యలు వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం చిన్న చిన్న విషయాలు కూడా సామాజిక మాధ్యమాల్లో పెద్ద సమస్యలుగా మారుతున్నాయని,రాజకీయ కారణాలతో అవి మరింత విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు.ఇటీవల మంచిర్యాల జిల్లాలో విద్యార్థులు బయట ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైనప్పటికీ,ప్రభుత్వ పాఠశాలలపై విమర్శలు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.ఇలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వంటలో ఉపయోగించే కూరగాయలు, గుడ్లు,మాంసం వంటి పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయాలని,వంట విధానం,పదార్థాల నాణ్యతపై వంట మనుషులు అత్యంత జాగ్రత్త వహించాలని ఆదేశించారు.ప్రత్యేకంగా మాంసాహార వంటకాలు మరింత శ్రద్ధతో తయారు చేయాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా గోర్లు వంటి అంశాలపై కూడా పర్యవేక్షణ అవసరమని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున, వంట ప్రక్రియలో ద్విగుణిత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చిన్న పొరపాట్లు కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచి,చెల్లింపులు సమయానికి చేస్తున్నందున, నిర్ణయించిన మెనూను ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం పాటించాలని,అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఒకే సాధారణ మెనూను అమలు చేయాలని ఆదేశించారు.గత ఏడాది ముత్తారం కేజీబీవీలో జరిగిన ఆహార విషబాధ ఘటన పునరావృతం కాకుండా,ప్రతి రోజు అప్రమత్తంగా ఉండాలని వంట మనుషులకు సూచించారు.ఈసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీనిది సేవల్లో పెద్దపల్లి జిల్లా భేష్

**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 06:**స్త్రీనిధి సేవల్లో 2025–2026 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం.పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో 96% రికవరీ, 22.19 కోట్ల రుణాలు పంపిణీ చేయడం జరిగింది.మహిళా సాధికారత, ఆర్థికస్వావలంబన సాధనలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే సరికొత్త మొదటి స్థానములో నిలిచింది.స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ద్వారా మెప్మా పరిధిలో అందించిన సేవలకు గాను గత 2024,2025 సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానాన్ని రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని దక్కించుకుంది.ప్రభుత్వ లక్ష్యాలకు అను గుణంగా మహిళాసంఘాలకు ఆర్థిక చేయూతనివ్వడంలో రుణాల రికవరీలో అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు ఈ గౌరవం లభించింది.ఈ ఆర్థిక సంవత్సరం 2025,2026 గాను మెప్మా పరిధిలోని పట్టణ స్వయం సహాయక సంఘాలకు ఎస్.హెచ్.జి రుణ సేవలు అందించడంలో, రికవరీ 96% శాతంతో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది.జిల్లాలోని మహిళల ఆర్థిక పురోభివృద్ధి కోసం స్త్రీనిధి ద్వారా ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో రూ.22.19 కోట్ల మొత్తాన్ని రుణాల రూపంలో పంపిణీ చేయడం జరిగింది.మహిళలకు ఆర్థిక భారం కలగకూడదనే ఉద్దేశంతో, స్త్రీనిధి పథకం కింద అతి తక్కువగా కేవలం 92 పైసల వడ్డీకే రుణాలు అందజేస్తున్నారు.ఇది మహిళా వ్యాపారవేత్తలకు చిన్న తరహా పరిశ్రమలు నడిపే వారికి ఎంతో వెసులుబాటు కల్పిస్తోంది.ఆర్థిక లావాదేవీల సమాచారం ప్రతి సభ్యురాలికి పారదర్శకంగా చేరువయ్యేలా మన స్త్రీనిధి యాప్ వినియోగాన్ని జిల్లాలో విరివిగా ప్రోత్సహించారు.ప్రతి సభ్యురాలు తన వ్యక్తిగత రుణ వివరాలు, చెల్లించిన వాయిదాలు, మిగిలిన బ్యాలెన్స్‌ను నేరుగా యాప్‌లో చూసుకోవచ్చు.మొత్తం సంఘం యొక్క ఆర్థిక స్థితిగతులను,గ్రూపు లెడ్జర్ వివరాలను పారదర్శకంగా తెలుసుకోవచ్చు.జిల్లా సాధించిన ఈ ఘనత పట్ల జిల్లా అధికారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,మహిళా సంఘాల సభ్యులు డిజిటల్ పద్ధతిలో మన స్త్రీనిధి యాప్‌ను వినియోగిస్తూ, క్రమశిక్షణతో సకాలంలో డ్యూ డేట్ ప్రకారం రుణాలు చెల్లించడం వల్లే ఈ అవార్డు సాధ్యమైందని వారు పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా పెద్దపల్లి జిల్లా ఇదే స్ఫూర్తితో మహిళా సంక్షేమంలో ముందంజలో ఉంటుందని జిల్లా యంత్రాంగం వెల్లడించింది.

# ప్రపంచ రికార్డును కోల్పోయిన టిమ్ డేవిడ్..!



ఆర్సీబీ విధ్వంసకర ప్లేయర్ టిమ్ డేవిడ్ సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో అదరగొట్టాడు. కేవలం 25 బంతుల్లోనే 70 రన్స్ చేసి ఆకాశమే హద్దుగా చెలరేగాడు. టిమ్ విధ్వంసంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో సీఎస్‌కే 19.4 ఓవర్లలో 207 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆర్సీబీ 43 పరుగుల తేడాతో గెలుపొందింది. అయితే టిమ్ డేవిడ్ ఒక్క పరుగు తేడాతో ప్రపంచ రికార్డును కోల్పోయాడు. పురుషుల టీ20 క్రికెట్‌లో 15వ ఓవర్ తరువాత బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడి రికార్డు డానియల్స్ సామ్స్ పేరిట ఉంది. అతడు 2022లో ససెక్స్‌పై 71 పరుగులు చేశాడు. తాజాగా టిమ్ డేవిడ్ 70 పరుగులు చేశాడు. అద్భుత ప్రదర్శన చేసినందుకు గానూ టిమ్ డేవిడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అవార్డును తీసుకున్న తరువాత అతడు మాట్లాడుతూ.. రజత్ పాటిదార్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. నిజం చెప్పాలంటే ప్రస్తుతం నేను ఎంతో సంతోషంగా ఉన్నాను. ఇలా ప్రతి రోజు జరగదు. ఇక కెప్టెన్ రజత్ పాటిదార్ అద్భుతంగా ఆడుతున్నాడు. అతడు ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి తీసుకువస్తున్నాడని డేవిడ్ అన్నాడు. ఇక తాను వివిధ స్థానాల్లో బ్యాటింగ్ చేయడం గురించి మాట్లాడుతూ.. తాను అదృష్టవంతుడినని చెప్పుకొచ్చాడు. తన ఆటను ఎక్కువగా మార్చకుండా ఆడేస్తున్నానని అన్నాడు. ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసేందుకు అవకాశం ఉంది. సహచరులు, మేనేజ్‌మెంట్ నుంచి అద్భుతమైన మద్దతు ఉందన్నాడు.

# ధోనీ ఇక ఐపీఎల్‌లో ఎంట్రీకి సిద్ధం

2026 ఐపీఎల్‌లో వరుస ఓటములతో తీవ్ర నిరాశ ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌కు కాస్త ఊరటనిచ్చే వార్త బయటకు వచ్చింది. మోకాలి గాయంతో ఐపీఎల్ ప్రారంభానికి ముందే రెండు వారాలు ఆటకు దూరమైన స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ కమ్‌బ్యాక్ గురించి కీలక అప్డేట్ వచ్చింది. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ ఇప్పటికే నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇక ఫిట్‌నెస్ టెస్టు ఇచ్చేందుకు ధోనీ సిద్ధమైనట్లు చెన్నై క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ ఇక ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు ధోనీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ధోనీకి ఫిట్‌నెస్ జరగనుంది. అది కూడా ఒకట్రెండు రోజుల్లో ఈ టెస్టు పూర్తయ్యే ఛాన్స్ ఉంది. అతడు వీలైనంత త్వరగా ఫిట్‌నెస్ క్లియర్ చేసుకొని మైదానంలో అడుగుపెట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో తమ తదుపరి మ్యాచ్ ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆడనుంది. ఏప్రిల్ 11 (శనివారం) ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ ఉండనుంది. దీంతో ఈ మ్యాచ్‌లోనే ధోనీని తీసుకొచ్చేలా చెన్నై మేనేజ్‌మెంట్ ఏర్పాట్లు చేస్తుంది. అయితే ధోనీ ఇప్పటికే నెట్స్‌లో ప్రాక్టీస్ మొదలు పెట్టేశాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందులో ధోనీ కంఫర్ట్‌గా కనిపించాడు. దీంతో అతడు ఆర్సీబీతో మ్యాచ్‌లోనే ఎంట్రీ ఇస్తాడని ఫ్యాన్స్ భావించారు. కానీ, ధోనీ విషయంలో సీఎస్కే జట్టు యాజమాన్యం ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదని, అతడిని మైదానంలో దింపే విషయంలో అసలు తొందరపడకూడదని మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అందుకే తొలి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ధోనీ రెండు వారాలు దూరం కానున్నాడని ఈ సీజన్ ప్రారంభానికి ముందే సీఎస్కే ప్రకటించడంతో ఫ్యాన్స్ ఆందోళన చెందారు. కానీ, అదే సమయంలో సంజు శాంసన్ జట్టులోకి రావడం, కుర్రాళ్లతో నిండిన ఫ్రాంచైజీ కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. కానీ అంచనాలను తలకిందులు చేస్తూ సీఎస్కే గత మూడు మ్యాచ్‌ల్లో చూపించిన ప్రదర్శన అభిమానులకు నిరాశ కలిగిస్తుంది. తొలి మ్యాచ్‌లో రాజస్థాన్‌తో ఓడగా, ఇటీవల పంజాబ్ కింగ్స్, తాజాగా ఆర్సీబీ జట్లపై పరాజయం చవిచూసింది. మరి ఇప్పటికైనా చెన్నై ఓటముల బాట వీడి గెలుపు ట్రాక్ ఎక్కాలని అభిమానులు కోరుకుంటున్నారు. ధోనీతోపాటు జట్టు యంగ్ ఆటగాడు డివాల్డ్ బ్రెవిస్ కూడా సీజన్‌కు దూరమయ్యాడు. పక్కటెముకల గాయం కారణంగా ప్రారంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే ఇప్పుడు బ్రెవిస్ కోలుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే ఢిల్లీతో మ్యాచ్‌లో అతడిని బరిలో దించేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు కోచ్ ఫ్లెమింగ్ వెల్లడించారు. ఇక ధోనీ, బ్రెవిస్ రాకతో జట్టులో కొత్త జోష్ రావడం పక్కా!



# ప్రశాంత్ వీర్‌ను వినియోగించుకోని చెన్నై



ఐపీఎల్ 2026 సీజన్లో 5 సార్లు ఛాంపియన్ అయిన సీఎస్కే పరిస్థితి దారుణంగా తయారైంది. ఆడిన మొదటి మూడు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలై పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి పడిపోయింది. ఎంఎస్ ధోనీ లేని స్పష్టంగా కనిపిస్తుండగా.. కొత్త కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వ లోపాలు, నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రూ.14.2 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్‌ను జట్టు సరిగ్గా ఉపయోగించుకోకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వెళ్లడంతో అతని స్థానాన్ని భర్తీ చేస్తాడని భావించి ఉత్తరప్రదేశ్‌కు చెందిన అన్‌క్యాప్డ్ ప్లేయర్ ప్రశాంత్ వీర్‌ను భారీ ధరకు సీఎస్కే దక్కించుకుంది. అయితే గత రెండు మ్యాచ్‌ల్లోనూ ప్రశాంత్ వీర్‌కు బౌలింగ్ ఇచ్చేందుకు రుతురాజ్ గైక్వాడ్ సుముఖత చూపలేదు. పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ఛేదిస్తున్నా ప్రశాంత్ చేత ఒక్క ఓవర్ కూడా వేయించలేదు. ఆదివారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో బౌలర్లు దారుణంగా పరుగులు సమర్పించుకుంటున్నా రుతురాజ్ గైక్వాడ్ ప్రశాంత్ వీర్‌ను బౌలింగ్ వైపు చూడనివ్వలేదు. ఈ పరిస్థితి కేకేఆర్ స్టార్ ప్లేయర్ కామెరూన్ గ్రీన్ ఉదంతాన్ని గుర్తుకు తెస్తోంది. రూ.25.20 కోట్లు పెట్టి కామెరూన్ గ్రీన్‌ను కొనుగోలు చేసినా కేకేఆర్ అతడిని బౌలర్‌గా వాడుకోవడం లేదు. అయితే కామెరూన్ గ్రీన్ విషయంలో గాయం కారణంగా క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి క్లియరెన్స్ లేదని స్పష్టత ఉంది. కానీ ప్రశాంత్ వీర్ విషయంలో ఎలాంటి గాయం సమస్యలు లేవు. అయినప్పటికీ ఓ స్పెషలిస్ట్ స్పిన్ ఆల్‌రౌండర్‌ను కేవలం బ్యాటర్‌గా మాత్రమే ఆడించడం సీఎస్కే వ్యూహాత్మక తప్పిదమని విశ్లేషకులు భావిస్తున్నారు. వరుసగా మూడు ఓటములు ఎదురైన నేపథ్యంలో సీఎస్కే యాజమాన్యం తమ వ్యూహాలను పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

# మానసికంగా కుంగిపోయా...?

## రిటైర్మెంట్‌పై అశ్విన్ సెన్సేషనల్ కామెంట్స్!

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన ఐపీఎల్ రిటైర్మెంట్‌పై సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. 2025 ఐపీఎల్ సమయంలో తాను మానసికంగా అలసిపోయానని లేదంటే లీగ్‌లో మరికొంత కాలం ఆడి ఉండేవాడినని అశ్విన్ పేర్కొన్నాడు. తాజాగా చెన్నై- ఆర్సీబీ మధ్య జరిగిన మ్యాచ్‌ను తన యూట్యూబ్ ఛానెల్‌లో మాజీ క్రికెటర్ విమల్ కుమార్‌తో అశ్విన్ విశ్లేషించాడు. ఈ మేరకు ఈ వ్యాఖ్యలు చేశాడు.'నేను ఈ మ్యాచ్ (ఆర్సీబీ-సీఎస్కే)ను న్యూట్రల్ పాయింట్ ఆఫ్ ది వ్యూలోనే చూశాను. కానీ, ఒక్క విషయం గుర్తుపెట్టుకోవాలి. గత సీజన్ చెన్నైకి కలిసిరాలేదు. అది వ్యక్తిగతంగా నాకు కూడా తీవ్రంగా నిరాశ కలిగించింది. ఆ సమయంలో నేను ఇంకా మరిన్ని సీజన్లు ఆడగలను అనిపించింది. కానీ, నేను ఎమోషనల్‌గా అలసిపోయాను. అందుకే ఇకపై ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను' అని అన్నాడు. ఒకవేళ గత సీజన్ సీఎస్కేకు బాగా జరిగి ఉంటే ఈ సీజన్‌లో బరిలోకి దిగేవాడివా అని విమల్ అడిగాడు. దీనికి అశ్విన్, 'నేను ఆ విషయం గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అది మానసికంగా కలవరపెడుతుంది. నా పరంగా ఆ సీజన్ నన్ను బాగా నిరాశ పర్చింది. అందుకే ఇక ఆడకూడదు అనుకున్నా. దీనిపై నేను చర్చించుకున్నాను. అయితే నా ఐపీఎల్ కెరీర్ చెన్నైతోనే మొదలైంది. ఈ కెరీర్‌ను నా సొంత సిటీలో చెన్నైతోనే ముగించాలనుకున్నా. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా' 'అలాగే నేను రిటైర్ అయిపోతే ఫ్రాంచైజీకి కూడా నా వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. నన్ను జట్టులో రిటైన్ చేసుకోవాలా లేదా వదిలేయాలా అనే కన్ఫ్యూజన్ ఉండదు. నేను రిటైరైతే సీఎస్కేకు రూ.10 కోట్లు మిగులుతాయి. ఆ డబ్బుతో వేలంలో మరికొంతమంది ప్లేయర్లను కొనుగోలు చేసి జట్టును బలంగా చేసుకోవచ్చని ఆలోచించాను' అని అశ్విన్ తన రిటైర్మెంట్ వెనకున్న కారణాన్ని వెల్లడించాడు. కాగా, అశ్విన్ 2024లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఆ తర్వాత 2025 ఐపీఎల్‌లో సీఎస్కే తరఫున ఆడాడు. 2025 మెగా వేలంలో అశ్విన్‌ను చెన్నై రూ.9.75 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. ఆ సీజన్‌లో అశ్విన్‌కు తక్కువ అవకాశాలు లభించాయి. మొత్తం 14 మ్యాచ్‌ల్లో అశ్విన్ 9 మ్యాచ్‌ల్లోనే బరిలోకి దిగాడు. ఏడు వికెట్లు తీశాడు. ఇక అదే ఏడాది ఆగస్టులో ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ఇస్తున్నట్లు ప్రకటించి షాకిచ్చాడు. ఇక అశ్విన్ 2009లో చెన్నై తరఫునే ఐపీఎల్ కెరీర్ ప్రారంభించాడు. కెరీర్ మొత్తంలోచెన్నై, పుణె, పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 17ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో అశ్విన్ మొత్తం 239 మ్యాచ్‌ల్లో 201 వికెట్లు పడగొట్టాడు. ఇక ప్రస్తుత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఇంకా పాయింట్ల ఖాతా తెరవలేదు. ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడగా మూడింట్లోనూ సీఎస్కే ఓడిపోయింది. తొలుత రాజస్థాన్‌తో మ్యాచ్‌లో ఓటమి చెందగా, తర్వాత వరుసగా పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ జట్లపై పరాజయం చవిచూసింది. దీంతో పాయింట్ల పట్టికలో సీఎస్కే 10వ స్థానానికి పడిపోయింది. ఇక ఏప్రిల్ 11 (శనివారం) చెన్నై నాలుగో మ్యాచ్ ఆడాల్సి ఉంది. సొంతగడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్‌తో సీఎస్కే ఆడనుంది. ఈ మ్యాచ్‌లోనైనా విజయం సాధించి టోర్నీలో బోణీ కొట్టాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



# భువనేశ్వర్ కుమార్ సరికొత్త రికార్డు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో ఒక అద్భుతమైన మైలురాయి నమోదైంది. 'స్వింగ్ కింగ్'గా పేరొందిన భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఆదివారం రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో భువీ ఈ అరుదైన ఘనతను సాధించారు. ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్ల మార్కును అందుకున్న తొలి భారతీయ వేగవంతమైన బౌలర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన హై-వోల్టేజ్ పోరులో భువనేశ్వర్ కుమార్ తన పాత ఫామ్‌ను గుర్తుకు తెచ్చారు. ఈ మ్యాచ్‌లో ఆయన 3 కీలక వికెట్లు పడగొట్టి చెన్నై బ్యాటింగ్ వెన్నెముకను విరిచారు. ముఖ్యంగా పవర్‌ప్లేలో తన స్వింగ్‌తో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన భువీ, ఐపీఎల్‌లో తన 200వ వికెట్‌ను సాధించి స్టేడియంను హోరెత్తించారు. ఈ ఘనత సాధించిన సమయంలో మైదానంలోని ఆటగాళ్లు, ప్రేక్షకులు ఆయనకు ఘనంగా అభివాదం చేశారు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 200 వికెట్ల మార్కును దాటిన బౌలర్లు చాలా తక్కువ మంది ఉన్నారు. యజువేంద్ర చహల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా, భువనేశ్వర్ కుమార్ ఇప్పుడు ఈ ఎలైట్ క్లబ్‌లో చేరారు. అయితే, ఒక పేసర్‌గా ఈ మైలురాయిని అందుకోవడం భువీకి దక్కిన ప్రత్యేక గౌరవం. గతంలో లసిత్ మలింగ (170) వంటి దిగ్గజ పేసర్లు కూడా ఈ మార్కును అందుకోలేకపోయారు. భువనేశ్వర్ కుమార్ కెరీర్‌లో మెజారిటీ భాగం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతోనే సాగింది. ఎన్నో ఏళ్లపాటు ఆ జట్టుకు ప్రధాన బౌలర్‌గా ఉండి, రెండుసార్లు 'పర్పుల్ క్యాప్' (అత్యధిక వికెట్లు తీసిన బౌలర్) గెలుచుకున్న ఏకైక భారతీయ బౌలర్‌గా నిలిచారు. 2026 మెగా వేలంలో ఆర్‌సీబీ ఆయనను సొంతం చేసుకోగా, కొత్త జట్టులో కూడా తన విలువేంటో భువీ నిరూపించుకున్నారు. ఈ అద్భుత ఘనతపై క్రికెట్ దిగ్గజాలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆర్‌సీబీ కెప్టెన్ మాట్లాడుతూ, "భువీ ఒక లెజెండ్. ఆయన అనుభవం జట్టుకు ఎంతో ప్లస్ అవుతుంది. 200 వికెట్లు తీయడం సామాన్యమైన విషయం కాదు, అది కూడా ఒక పేసర్‌గా చిన్నస్వామి వంటి స్టేడియాల్లో ఆడటం గర్వకారణం" అని కొనియాడారు. సోషల్ మీడియాలో కూడా 'భువీ 200' అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. 36 ఏళ్ల వయస్సులో కూడా భువనేశ్వర్ కుమార్ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ యువ బౌలర్లకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన స్వింగ్ బౌలింగ్ ఇంకా చెక్కుచెదరలేదని ఈ రికార్డు నిరూపిస్తోంది. రాబోయే మ్యాచ్‌లలో ఆయన మరిన్ని వికెట్లు పడగొట్టి తన రికార్డును మరింత పటిష్టం చేసుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# సంజూ రాకతో సీఎస్‌కేకి శని పట్టుకుందా..?



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి ఏమీ బాగోలేదు. వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోయి పాయింట్ల పట్టికలో అట్టడుగున పడిపోయింది. అయితే, ఈ ఓటముల కంటే ఇప్పుడు సీఎస్‌కే అభిమానులను ఎక్కువగా బాధిస్తున్న విషయం.. స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ ఫామ్. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాల మధ్య ట్రేడింగ్ ద్వారా చెన్నైలోకి అడుగుపెట్టిన సంజూ, వరుసగా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం కావడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఓ రేంజ్‌లో ఫైర్ అవుతున్నారు. మొన్నటి టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ విజేతగా నిలవడంలో సంజూ శాంసన్ కీలక పాత్ర పోషించాడు. ప్రపంచ స్థాయి బౌలర్లను తన బ్యాటింగ్‌తో భయపెట్టిన సంజూ, ఇప్పుడు ఐపీఎల్‌లో మాత్రం చేతులెత్తేస్తున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన మొదటి మూడు మ్యాచుల్లో అతను చేసిన స్కోర్లు వరుసగా 6, 7, 9. అంటే మొత్తం మీద మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 22 పరుగులు మాత్రమే చేశాడు. వరల్డ్ కప్ గెలిచిన ఊపులో ఐపీఎల్‌ను ఊపేస్తాడని భావించిన అభిమానులకు సంజూ ఆటతీరు తీవ్ర నిరాశను కలిగిస్తోంది. సంజూ కేవలం పరుగులు చేయకపోవడమే కాదు, మైదానంలో అతని ప్రవర్తన కూడా చర్చనీయాంశంగా మారింది. చెన్నై జెర్సీలో సంజూ అస్సలు సంతోషంగా కనిపించడం లేదని, ఏదో అయిష్టంగా ఆడుతున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్‌గా సంజూలో ఉన్న ఆ కసి, ఆకలి ఇప్పుడు చెన్నైలో కనిపించడం లేదని ఫ్యాన్స్ అంటున్నారు. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో కూడా సంజూ త్వరగా అవుట్ కావడంతో సోషల్ మీడియాలో స్టెప్ అసైడ్ సంజూ(సంజూ తప్పుకో) అనే హ్యాష్‌ట్యాగ్ వైరల్‌గా మారింది. ఒక చెన్నై అభిమాని ఎక్స్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.

# గాయపడ్డ సింహం.. ఓ మంచి పాత్రలో కనిపిస్తా

## నటుడు జెడి చక్రవర్తి



కమల్ హాసన్ చేసినన్ని పాత్రలు సినీ చరిత్రలోనే ఎవరూ చేసి ఉండరని నటుడు జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గాయపడ్డ సింహం' మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో జేడీ చక్రవర్తి కీలకపాత్రలో నటించారు. ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ తన పాత్ర గురించి చెప్పారు. 'నటులందరికీ కమల్ హాసన్ నటనే ఒక బెంచ్‌మార్క్. ఆయన చేసినన్ని పాత్రలు ప్రపంచ సినీ చరిత్రలో ఎవరూ ఇప్పటివరకూ చేయలేదు. ఇకపై కూడా ఆయన్ని బీట్ చేయడం కష్టమే. ఒక నటుడిగా నేను ఆయనకు ఏ విషయంలోనూ సరితూగను. ఆయనకు రాని అదృష్టం నాకు ఈ సినిమా రూపంలో దక్కింది. ఇందులో నాది అంత గొప్ప పాత్ర. చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇప్పటివరకూ కమల్ హాసన్ కూడా చేయని పాత్ర ఇది. కెరీర్‌లో చాలామందికి జయాపజయాలు ఉండొచ్చు. కానీ, ప్రతిఒక్కరికీ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర ఒకటి ఉంటుంది. నాకు 'మనీ', 'అనగనగా ఒక రోజు' చిత్రాలు ఎప్పటికీ ప్రత్యేకమే. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత ఆ సినిమాల్లో పోషించిన లాంటి పాత్ర వచ్చింది' అని జేడీ చక్రవర్తి చెప్పారు. 'గాయపడ్డ సింహం'లో ఎంతోమంది దర్శకులు నటించారని ఇది దర్శకుల చిత్రమని ఆయన అన్నారు.

# 15 ఏళ్లకే ఆ నరకం చూశాను : డీప్‌ఫేక్ ఫొటోలపై జాన్వీ కపూర్



టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్న నటి జాన్వీ కపూర్, తన టీనేజ్ రోజుల్లో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని పంచుకుంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన జాన్వీ, టెక్నాలజీ దుర్వినియోగం వల్ల తాను ఎదుర్కొన్న మానసిక వేదనను బయటపెట్టింది.

స్కూల్ రోజుల్లో జాన్వీకి కేవలం 15 ఏళ్లు ఉన్నప్పుడు, ఆమె ఫొటోను సాంకేతికతతో అసభ్యకరంగా మార్చి ఒక అశ్లీల వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. తన స్నేహితురాలు ఆ ఫొటోను చూపించే వరకు తనకు విషయం తెలియదని, అది చూసి ఏం చేయాలో పాలుపోక ఎంతో ఏడ్చానని ఆమె ఎమోషనల్ అయింది. సోషల్ మీడియాలో నైతికత ఉండదని ఆ చిన్న వయసులోనే తనకు అర్థమైందని, భవిష్యత్తులో ఇలాంటివి ఎదుర్కోవడానికి అప్పుడే మానసిక ధైర్యాన్ని పెంచుకున్నానని తెలిపింది.

ఇప్పుడు తనపై వచ్చే నెగటివ్ కామెంట్లను లేదా మార్ఫింగ్ ఫొటోలను పెద్దగా పట్టించుకోనని జాన్వీ స్పష్టం చేసింది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఇలాంటి సవాళ్లు తప్పవని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవడమే మార్గమని ఆమె యువతకు సూచించింది. కెరీర్ విషయానికి వస్తే... 'దేవర' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన జాన్వీ, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. వీటితో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులతో ఆమె బిజీగా ఉంది.

# వారాణాసిలో మరో బాలీవుడ్ నటి ?

మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్. మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ పై రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్ బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)లపై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. ఏప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.







# రాకాసకు మంచి ఓపెనింగ్స్

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా ఆమె నిర్మించిన 'రాకాస' సినిమా విడుదలైన తొలి రోజునుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తోంది. 'రాకాస' చిత్రాన్ని ఓటీటీ సిరీస్‌లతో గుర్తింపు తెచ్చుకున్న మానస శర్మ తెరకెక్కించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్ హీరోగా నటించగా, నయన్ సారిక హీరోయిన్‌గా మెప్పించారు. హారర్, కామెడీ, ఫాంటసీ మేళవింపుతో రూపొందిన ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు. ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదలైన 'రాకాస' సినిమా, గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌తో ముందుగానే మంచి అంచనాలు ఏర్పరచుకుంది. విడుదలైన తర్వాత ఆ అంచనాలను మించి ప్రేక్షకులను అలరించడంతో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'రాకాస' సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.10.30 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. శుక్ర, శనివారాల్లో వచ్చిన రెస్పాన్స్ ఆదివారం మరింత పెరగడంతో వసూళ్లు వేగంగా పెరుగుతున్నాయి. ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా, విడుదలైన తొలి 24 గంటల్లోనే 60 వేలకుపైగా టికెట్స్ అమ్ముడవడం విశేషం. డిఫరెంట్ ప్రమోషనల్ స్టాట్రజీ కూడా సినిమాకు ప్లస్ అయిందని ట్రేడ్ సర్కిల్స్ అభిప్రాయపడుతున్నాయి.ఇప్పటికే నిర్మాతగా 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న నిహారిక, 'రాకాస'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నట్లు కనిపిస్తోంది. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్, నయన్ సారిక గ్లామర్, సపోర్టింగ్ క్యాస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ కలిసి సినిమాకు మంచి ప్లస్ అయ్యాయి. ముఖ్యంగా హారర్ కామెడీ జానర్‌ను కొత్తగా ప్రెజెంట్ చేయడంపై ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. 'రాకాస' సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి జోరు చూపిస్తూ, నిహారిక కొణిదెలను విజయవంతమైన నిర్మాతగా మరోసారి నిలబెడుతోంది.

# అనిల్ రావిపూడికి దిల్ రాజు బంపర్ ఆఫర్!

తన తదుపరి మల్టీస్టారర్ సినిమా హీరోయిన్ ఎంపికపై వస్తున్న ఊహాగానాలకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరదించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ హీరోలుగా తాను తెరకెక్కిస్తున్న చిత్రంలో కృతిశెట్టిని ఓ కథానాయికగా తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో కొన్ని రోజులుగా మీడియాలో వస్తున్న కథనాలకు స్పష్టత లభించినట్లయింది.

ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి జంటగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, అనిల్ రావిపూడిలో మంచి నటుడు ఉన్నాడని, అవకాశం వస్తే తానే హీరోగా పరిచయం చేస్తానని అన్నారు.దిల్ రాజు ఆఫర్‌పై అనిల్ రావిపూడి స్పందిస్తూ.. "దిల్ రాజు గారి ఆఫర్ బాగుంది. కానీ, ఇప్పట్లో నటించే ఆలోచన లేదు. ఆయన నిర్మాతగా ప్రదీప్ హీరోగా సినిమా తీస్తే నేను డైరెక్ట్ చేస్తాను" అని చమత్కరించారు. ఇదే వేదికపై తన కొత్త సినిమా హీరోయిన్‌పై స్పష్టత ఇచ్చారు. "మా సినిమాలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే చాలా రూమర్లు వచ్చాయి. వాటన్నింటికీ ఇప్పుడు చెక్ పెడుతున్నా" అని తెలిపారు.'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' హీరో ప్రదీప్ రంగనాథన్‌ను అనిల్ రావిపూడి ప్రశంసించారు. ప్రదీప్ హీరోలా కాకుండా మనలో ఒకడిలా ఉంటాడని, అందుకే ప్రేక్షకులు ఆయనను అంతగా ఆదరిస్తున్నారని కొనియాడారు. కాగా, 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రం ఏప్రిల్ 10న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.





# పెద్ది డిజిటల్ హక్కుల కోసం నెట్‌ఫ్లిక్స్ పోటీ



రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన్'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు. ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com